




# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 274 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 10 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :274 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 10 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

- ఏపీలో నేడు కూడా ఎండలు మండిపోతాయట!
- నేడు 15 జిల్లాల్లో 41-42.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం
- బుధవారం కూడా రాష్ట్రంలో 40-41 డిగ్రీల వరకు ఎండల తీవ్రత
- నాలుగుచోట్ల 40.9 డిగ్రీలుగా నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రత
- అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే సూచన



వివరాలు 2లో..

## మలేసియాలో ఘోర ప్రమాదం.. బస్సు, వ్యాన్ ఢీ, 15 మంది దుర్మరణం

- అదుపుతప్పిన బస్సు వ్యాన్‌ను ఢీకొట్టడంతో దుర్ఘటన
- ప్రమాదంలో మరో 33 మందికి గాయాలు, ఏడుగురి పరిస్థితి విషమం
- మృతుల్లో 14 మంది యూనివర్సిటీ విద్యార్థులే

పెన్ పవర్ డెస్క్:ఉత్తర మలేసియాలో తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. యూనివర్సిటీ విద్యార్థులతో క్యాంపస్‌కు వెళ్తున్న బస్సు అదుపుతప్పి ఒక మినీవ్యాన్‌ను ఢీకొట్టింది.

వివరాలు 2లో..



## ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

- నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్
- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధిని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు
- పార్వతీపురం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్



పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు... నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన

వివరాలు 2లో..

## 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- తీవ్ర స్థాయిలో స్పందించిన జగన్
- ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపణలు
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ
- ఐదేళ్లలో ఒక ఏడాది గడిచిపోయిందని వెల్లడి
- మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరె స్టుపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందిం చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం

వివరాలు 2లో..

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే చైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం



పెన్ పవర్ డెస్క్:స్వర్ణాంధ్ర-2047' లక్ష్య సాధన దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ముందడుగు వేశారు. రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గ కేంద్రాల్లో 'విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' కార్యాలయాలను సోమవారం సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ యూనిట్లు స్వర్ణాంధ్ర విజన్ అమలుకు పటిష్టమైన పునాది వేస్తాయని, శాసనసభ్యులకు ప్రభుత్వపరంగా ప్రత్యేక కార్యాలయాల లోటును తీరుస్తాయని సీఎం పేర్కొన్నారు.

**యూనిట్ల నిర్మాణం - నిధులు**

ప్రతి నియోజకవర్గ విజన్ యాక్షన్ యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా ఈ యూనిట్లు పనిచేస్తాయి. జిల్లా నోడల్ ఆఫీసర్, ఒక విద్యావేత్త, ఒక యువ ప్రొఫెషనల్, గ్రామ/వార్డు సచివాలయాలకు చెందిన ఐదుగురు విజన్ స్టాఫ్ కలిపి మొత్తం తొమ్మిది మంది సభ్యులుంటారు. నియోజకవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజలను భాగస్వాములను చేయాలని ప్రజాప్రతినిధులకు సీఎం పిలుపునిచ్చారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యాలు - జాతీయ దృక్పథం**

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, రెండేళ్లలో మూడో స్థానానికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్-2047'కు అనుబంధంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని తెలిపారు. పేదరిక నిర్మూలన, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, నీటి భద్రత వంటి పది సూత్రాలతో కార్యాచరణ

వివరాలు 2లో..

## ప్రజల భద్రత కన్నా సెలూన్ షాప్ ఓపెనింగ్ ముఖ్యమా?

- అనంతపురం యువతి హత్యపై మాజీ మంత్రి రోజా స్పందన
- ప్రభుత్వ పెద్దలపై తీవ్ర విమర్శలు
- రాష్ట్రంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వ పెద్దలపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఓ ఆడబిడ్డకు అన్యాయం జరిగినా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆమె ఆరోపించారు. అనంతపురంలో ఓ యువతిని అత్యంత కిరాతకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి చంపేశారని, మృతదేహాన్ని మణిపాల్ స్కూల్ వెనుక పడేశారని రోజా వెల్లడించారు. మంగళవారం నుంచి యువతి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినప్పటికీ, పోలీసుల నిర్లక్ష్యం

వివరాలు 2లో..

## సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం
- సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత
- పాక్ పంజాబ్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం
- ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు
- వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం

వివరాలు 2లో..



## మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్: గ్లోబల్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన

- హైదరాబాద్‌లో గ్లోబల్ మిల్లెట్స్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన
- సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి, ప్రాచుర్యమే ప్రధాన లక్ష్యం
- కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి, రాష్ట్ర మంత్రి తుమ్మల హాజరు
- తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని తుమ్మల విజ్ఞప్తి
- ఆయిల్ పామ్ మద్దతు ధర పెంపు, హార్టికల్చర్ వర్సిటీకి నిధులు కోరిన మంత్రి

వివరాలు 2లో..



## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు



- అమరావతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- హైదరాబాద్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు
- సాక్షి టీవీ చర్చలో వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఫిర్యాదులు
- కొమ్మినేని, కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఐటీ చట్టాల కింద కేసులు
- మరో జర్నలిస్ట్ కృష్ణం రాజు పరారీ, ఆయన కోసం ప్రత్యేక బృందాల గాలింపు

వివరాలు 2లో..

## కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్టును ఖండించిన సజ్జల రామకృష్ణారెడ్డి
- ఇదంతా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజ్డ్ కుట్ర అని తీవ్ర ఆరోపణ
- టీవీ చర్చలో ఓ విశ్లేషకుడి వ్యాఖ్యతో వివాదం మొదలైందని వెల్లడి
- సాక్షి మీడియా, వైసీపీ క్షమాపణ చెప్పినా టీడీపీ వదల్లేదని వ్యాఖ్య
- లోకేశ్ ట్వీట్ తర్వాతే కుట్రపై అనుమానం బలపడిందని సజ్జల వెల్లడి
- సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ రాద్ధాంతం అని విమర్శలు

పెన్ పవర్ డెస్క్:సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. ఇది పూర్తిగా తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అనుబంధ ప్రచార సంస్థలు పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం ఒక టీవీ చర్చా కార్యక్రమంలో

వివరాలు 2లో..




## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

- ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత పెరుగుదల
- మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా 479 డ్రోన్లు, 20 క్షిపణులతో దాడి
- మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలే లక్ష్యంగా దాడులు
- 277 డ్రోన్లు, 19 క్షిపణులను కూల్చేశామన్న ఉక్రెయిన్ వాయుసేన

పెన్ పవర్ డెస్క్:ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న సంఘ ర్షణలో రష్యా దాడుల తీవ్రతను పెంచింది. తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రతిగా మాస్కో కఠినంగా స్పంది స్తోంది. గత మూడేళ్ల యుద్ధ కాలం లో ఎన్నడూ లేని విధంగా, ఏకంగా 479 డ్రోన్లు,

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# మళ్లీ అదే తప్పు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఎక్కడకు వెళ్లినా జనం వస్తున్నారు. అది చూసి తనకు మళ్లీ అధికారం వస్తుందని నమ్ముతున్నారు. అందుకే కొంత నిర్లక్ష్యం జగన్ లో కనపడుతుంది. ఈసారి కూడా తన ఫేస్ ను చూసి మాత్రమే జనం ఓట్లు వేస్తారన్న నమ్మకంతోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. ఎందుకంటే నాయకులతో నిత్యం సమావేశాలు జరపడం, సమీక్షలు నిర్వహించుకోవడం వంటి వాటికి జగన్ నాడు- నేడు దూరమే. అంతా నావల్లనే జరగాలన్న ధోరణిలోనే ఇంకా జగన్ ఉన్నట్లు కనపడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా కార్యక్రమాలను చేపట్టడం ప్రతిపక్ష పార్టీకి అవసరం. ఎందుకంటే ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సింది కూడా ప్రతిపక్షమే.

**అనేక కార్యక్రమాలకు పిలుపు నిచ్చినా...**

అయితే ఏడాది నుంచి అనేక కార్యక్రమాలకు వైసీపీ పిలుపు నిచ్చింది. కానీ జగన్ మాత్రం అందులో ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. అనేక కార్యక్రమాలు చేపట్టినా జగన్ వాటికి దూరంగా ఉండటం, తాను ఒక్క పిలుపు నిస్తే చాలు అన్న వైఖరి జగన్ లో స్పష్టంగా కనపడుతుంది. ఏడాది నుంచి జగన్ రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో బయటకు రావడం, అక్కడక్కడా పరామర్శలు, భరోసా యాత్రలు, వివాహాది శుభకార్యాలకు హాజరు కావడం మినహా జగన్ నేరుగా ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనింది లేదు. అధికారంలోకి రానప్పుడు జగన్ దీక్షలు, ధర్నాలు స్వయంగా చేస్తూ జనానికి దగ్గరయ్యారు. కానీ మాజీ ముఖ్యమంత్రిగా ఆయన ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు.

**వెన్నుపోటు దినం జరిపినా...**

ఈ నెల 4వ తేదీన ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయలేదంటూ వెన్నుపోటు దినం అని జగన్ ప్రకటించారు. అంతవరకూ బాగానే ఉంది. అది కూడా అందరూ నేతలు ఇందులో పాల్గొనాలని కోరారు. తాను మాత్రం బెంగళూరులో ఉన్నారు. ఇది క్యాడర్ లోనూ, ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళుతుందని నేతలు చెబుతున్నారు. అదే జగన్ ఏదో ఒక జిల్లాలో వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొని ఉంటే కార్యక్రమానికి మంచి హైప్ వచ్చేదని, మీడియా అటెన్షన్ కూడా వచ్చేదని, జగన్ చేజేతులా ఈ అవకాశాలను తానే దూరం చేసుకుంటున్నారని సొంత పార్టీకి చెందిన సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారంటే జగన్ కు అర్థం కావడంలేదా?

జగన్ కూడా ఎన్నికలకు కొద్ది రోజులు ముందు మాత్రమే జనంలోకి రావాలని అనుకుంటున్నట్లుంది. అప్పటి వరకూ అడపా దడపా ఏవో కొన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లడమే మంచిదని భావిస్తున్నారు. నేతలు, క్యాడర్ ను ముందుగా రోడ్డు మీదకు తీసుకు వచ్చి వారిని యాక్టివ్ చేసిన తర్వాత మాత్రమే తాను రంగంలోకి దిగాలని భావిస్తున్నట్లుంది. తాను హాజరయిన కార్యక్రమం సూపర్ సక్సెస్ కావాలని, అది అధికారాన్ని మళ్లీ తెచ్చి పెట్టేలా ఉండాలన్న ఆలోచనతోనే ఆయన ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లుందని పార్టీకి చెందిన సీనియర్ నేతలే అంటున్నారు. అంటే ఒకవేళ గెలిస్తే క్రెడిట్ తన ఖాతాలో పడేలా జగన్ వ్యవహరిస్తున్నారని, అది మంచిది కాదని కొందరు వైసీపీ సానుభూతి పరులు కూడా సూచిస్తున్నారు. అధికారంలోకి రాకముందు ఉన్న పరిస్థితులను, నాడు చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని కోరుతున్నారు.

# ఇప్పటికీ వారిలో మార్పు లేదు... ఇక ఊరుకోను

- మొదటి పేజీ తరువాయి

కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చినబొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.... "ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు.

**6 శాసనాలు నరనరాన ఎక్కించాలి**

యువగళం పాదయాత్ర చేసినపుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజనీరింగ్ %-% పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి.

**కార్యకర్తల ఆకాంక్షలమేరకు నేతలు పనిచేయాలి**

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడాలి. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత అయిదేళ్ల విధ్వంసక పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడిక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు.

**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి**

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నాడు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అవుతాయి, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెద్ల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

అమరావతి మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సాక్షి టీవీకి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అరెస్ట్ చేసి, విజయవాడకు తరలిస్తున్నారు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

కొన్ని రోజుల క్రితం సాక్షి ఛానల్‌లో ప్రసారమైన ఒక చర్చా కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణం రాజు అమరావతిని ఉద్దేశించి, "అమరావతి దేవతల రాజధాని కాదు, వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద దుమారం రేపాయి. ఈ చర్చా కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణం రాజు వ్యాఖ్యలను సమర్థించేలా మాట్లాడారని అమరావతి ప్రాంత మహిళలు ఆరోపించారు.

ఈ వ్యాఖ్యలపై మహిళా సంఘాలు, వివిధ రాజకీయ పక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు కూడా దాఖలయ్యాయి. ముఖ్యంగా, అమరావతి రాజధాని ప్రాంత మహిళలు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టులు కృష్ణం రాజు, కొమ్మినేని శ్రీనివాసరావులపై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష కూడా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు, సాక్షి ఛానల్‌లో ప్రసారమైన సదరు డిబేట్ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం, ఆదివారం సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజును ఏ1గా, కొమ్మినేని శ్రీనివాసరావును ఏ2గా, సాక్షి ఛానల్ యాజమాన్యాన్ని ఏ3గా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఐటీ చట్టం కింద నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో, కేసు తీవ్రత దృష్ట్యా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ప్రత్యేక పోలీస్ బృందాలు సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన్ను అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం ఆయన్ను విజయవాడకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి, ఆ తర్వాత గుంటూరు లేదా మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.

# ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విభిన్నంగా కొనసాగుతోంది. ఒకవైపు పలు జిల్లాలు తీవ్రమైన ఎండలతో మండిపోతుండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

**మంగళవారం (జూన్ 10) పలు జిల్లాల్లో తీవ్ర ఉక్కపోత**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మంగళవారం రాష్ట్రంలోని విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుండి 42.5 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**బుధవారం (జూన్ 11) కూడా కొనసాగనున్న ఎండలు**

ఇక బుధవారం కూడా ఎండల తీవ్రత తగ్గకపోవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ రోజు కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుండి 41 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

నేడు పలుచోట్ల 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

ఇదిలా ఉండగా, సోమవారం (జూన్ 9) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, మన్యం జిల్లా గంగన్నదొరవలస, కృష్ణా జిల్లా పెనుమల్లి, ప్రకాశం జిల్లా మాలెపాడులో 40.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

**కొన్ని జిల్లాల్లో వర్షాలకు అవకాశం**

మరోవైపు, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు వర్ష సూచన కొంత ఉపశమనం కలిగించేలా ఉంది. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వర్షాల వల్ల ఆయా ప్రాంతాల్లో ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఊరట లభించే వీలుంది. మొత్తం మీద రాష్ట్రంలో కొన్నిచోట్ల ఎండల తీవ్రత, మరికొన్ని చోట్ల వర్షాలతో మిశ్రమ వాతావరణం కొనసాగుతోంది.

# మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్: గ్లోబల్ సెంటర్‌కు కేంద్ర మంత్రి శంకుస్థాపన

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఐసీఏఆర్ - భారత సిరిధాన్యాల పరిశోధన సంస్థ (ఐఐఎంఆర్) ప్రాంగణంలో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్'కు ఆయన శంకుస్థాపన చేశారు. సిరిధాన్యాల రంగంలో పరిశోధన, అభివృద్ధి, శిక్షణతో పాటు వాటి ప్రాచుర్యం కల్పించే దిశగా ఈ కేంద్రం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను మరింతగా పెంపొందించేందుకు ఈ కేంద్రం మార్గదర్శకంగా పనిచేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

**కేంద్ర మంత్రులతో మంత్రి తుమ్మల భేటీ**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, హైదరాబాద్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిలతో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన పలు అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశారు. తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల తన లేఖలో ప్రధానంగా కోరారు. ఆయిల్‌పామ్ గెలలకు కనీస మద్దతు ధర క్వింటాలుకు 25 వేల రూపాయలుగా నిర్ణయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయిల్‌పామ్ దిగుమతి సుంకాన్ని తగ్గించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

# మలేసియాలో ఘోర ప్రమాదం.. బస్సు, వ్యాన్ ఢీ, 15 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

దీంతో బస్సు సిబ్బంది సహా 15 మంది మరణించగా, మరో 33 మంది గాయపడ్డారు. థాయ్‌లాండ్ సరిహద్దు సమీపంలోని ఈస్ట్-వెస్ట్ హైవేపై గెరిక్ పట్టణం వద్ద ఈ విషాదం చోటుచేసుకుంది. మలేసియాలో గత పదేళ్లలో ఇదే అత్యంత ఘోరమైన ప్రమాదమని అధికారులు తెలిపారు. మరణించిన వారిలో 14 మంది విద్యార్థులేనని చెప్పారు. బస్సు అదుపుతప్పి మినీవ్యాన్ ను వెనుక నుంచి ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని పోలీసులు చెప్పారు. రెస్క్యూ సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆకుపచ్చ రంగు బస్సు కుడివైపునకు బోల్తాపడి వెనుక భాగం నుజ్జునుజ్జు కాగా, ఎరుపు రంగు మినీవ్యాన్ రోడ్డు పక్కన ఉన్న కందకంలోకి దూసుకెళ్లింది. "కొంతమంది బాధితులు స్వయంగా బయటపడగా, మరికొందరు బయటకు విసిరివేయబడ్డారు. ఇంకొందరు బస్సులోనే చిక్కుకుపోయారు" అని చెప్పారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు హైడ్రాలిక్ కట్టర్‌ను ఉపయోగించాల్సి వచ్చిందని తెలిపారు. మృతుల్లో సుల్తాన్ ఇద్రిస్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీకి చెందిన 14 మంది విద్యార్థులతో పాటు బస్సు అటెండెంట్ ఉన్నారని అత్యవసర సేవల విభాగం ధృవీకరించింది. గాయపడిన 33 మందిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రికి తరలించారు. బాధితులంతా 21 నుంచి 23 ఏళ్ల మధ్య వయస్కులే. ఈశాన్య మలేసియాలోని జెర్తే పట్టణం నుంచి నిన్న వీరు బయలుదేరగా.. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటిగంట సమయంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు.

# సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కఠిన నిర్ణయంతో పాకిస్థాన్ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడంతో, ఇప్పటికే నీటి కొరతతో అల్లాడుతున్న పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు సింధు నదీ వ్యవస్థ నుంచి అందే నీటిలో భారీగా కోత పడింది. జూన్ 5న సింధు బేసిన్ నుంచి పాక్ డ్యామ్‌లకు 1,24,500 క్యూసెక్కుల నీరు మాత్రమే విడుదలైందని, గత ఏడాది ఇదే సమయానికి ఇది సుమారు 1,44,000 క్యూసెక్కులుగా ఉందని పాకిస్థాన్ ఇండస్ రివర్ సిస్టమ్ అథారిటీ (ఐఆర్ఎస్ఏ) నివేదిక వెల్లడించింది. ఈ లెక్కన నీటి విడుదలలో ఏడాది ప్రాతిపదికన 13.3 శాతం తగ్గుదల నమోదైంది. ఈ నీటి కొరత ఖరీఫ్ పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాకిస్థాన్‌లోని సింధు నదీ వ్యవస్థకు అనుసంధానించిన నదులు, జలాశయాల్లో నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయని, దీంతో అక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ ఏకే బజాజ్ తెలిపారు. సాధారణంగా జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో పాక్ పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని, అప్పటివరకు ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటన అనంతరం భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం రావి, జీలం, సింధు నదులు పాకిస్థాన్‌కు కేటాయించబడినప్పటికీ, అవి భారత్ గుండా ప్రవహించి పాక్‌లోకి వెళతాయి. సట్లెజ్, బియాస్, చీనాబ్ నదులపై భారత్‌కు హక్కులున్నాయి. పశ్చిమ నదుల జలాలను కూడా పాక్‌కు నష్టం వాటిల్లకుండా వాడుకునే హక్కు భారత్‌కు ఉంది. ఒప్పందం నిలిపివేతతో పశ్చిమ నదుల ప్రవాహాన్ని భారత్ కొంతవరకు నియంత్రించగలుగుతోంది.

అంతేకాకుండా, నదుల నీటిమట్టంపై భారత్ సమాచారం పంచుకోకపోవడంతో వర్షాకాలంలో పాకిస్థాన్‌కు వరద ముప్పు కూడా పెరిగిందని ఏకే బజాజ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, సింధు జలాల ఒప్పందంపై తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ పాకిస్థాన్ ఇప్పటికే నాలుగుసార్లు భారత్‌కు లేఖలు రాసింది. పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా ఈ లేఖలను భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పంపగా, వాటిని విదేశాంగ శాఖకు పంపించారు. అయితే, పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపేంతవరకు ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది.

# కొమ్మినేని అరెస్ట్ పక్కా పథకం ప్రకారం చేసిన కుట్ర

- మొదటి పేజీ తరువాయి

జరిగిన చిన్న సంఘటనను అడ్డం పెట్టుకుని, మూడు రోజులుగా రాద్ధాంతం చేసి, దాని పరాకాష్ఠగా కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయించారని సజ్జల ఆరోపించారు. ఈ నెల 6వ తేదీ ఉదయం సాక్షి ఛానల్‌లో జరిగిన ఓ చర్చా కార్యక్రమంలో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలే ఈ వివాదానికి మూలమని సజ్జల తెలిపారు. ఆ విశ్లేషకుడు "అమరావతి చుట్టుపక్కల" అంటూ ప్రస్తావించినప్పుడు, కార్యక్రమ మోడరేటర్‌గా ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు జోక్యం చేసుకుని, "అవన్నీ ఎందుకులేండి, ఆ పేరు చెబితే దైవదూషణలా భావిస్తారు, జాగ్రత్తగా ఉండండి" అని వారించినట్లు సజ్జల గుర్తుచేశారు. ఆ వ్యాఖ్య అక్కడితో ముగిసిపోయిందని, దానిని ఛానల్ గానీ, పత్రిక గానీ పునరావృతం చేయలేదని, కృష్ణంరాజు గానీ, కొమ్మినేని గానీ ఆ తర్వాత ఆ అంశంపై ఎక్కడా మాట్లాడలేదని ఆయన అన్నారు. అయితే, 7వ తేదీ ఉదయం నుంచి తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీకి చెందిన మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లు ఈ అంశాన్ని పట్టుకుని దుష్ప్రచారం మొదలుపెట్టాయని సజ్జల ఆరోపించారు. చంద్రబాబు కుమారుడు లోకేశ్ అదేరోజు మధ్యాహ్నం 3 లేదా 3:30 గంటలకు ట్వీట్ చేసిన తర్వాత, ఇదంతా ఒక ఆర్గనైజ్డ్ వ్యవహారంలా జరుగుతోందన్న అనుమానం తమకు కలిగిందని ఆయన పేర్కొన్నారు. "సాక్షి మీడియా జగన్ కుటుంబానికి చెందింది కాబట్టి, వారిపై వ్యక్తిగత దాడులు మొదలుపెట్టారు. ఛానల్ ఉద్దేశం ఇది కాదని, ఎడిటర్ ఉద్దేశం కాదని, కొమ్మినేని గారి ఉద్దేశం కూడా కాదని, చివరకు ఆ విశ్లేషకుడు కూడా ఆ వ్యాఖ్యను ఉద్దేశపూర్వకంగా పొడిగించలేదు" అని సజ్జల వివరించారు. సాక్షి మీడియా ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని, ఇలాంటి వాటిని ప్రోత్సహించబోమని, ఖండిస్తున్నామని ప్రకటన చేసిందని, విశ్లేషకుడు కృష్ణంరాజు కూడా తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారని తెలిపారు. వైసీపీ కూడా పార్టీపరంగా దీనిని ఖండించిందని, ఇలాంటి వాటికి ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసిందని అన్నారు. తమ హయాంలో ఏబీఎన్, టీవీ5 వంటి ఛానళ్లలో జగన్ పైనా, వైసీపీ నేతలపైనా వందలకొద్దీ చర్చల్లో దుర్భాషలాడారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని, తాము అధికారంలో ఉన్నప్పుడు వాటిని పట్టించుకోలేదని సజ్జల అన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలనే ఉద్దేశంతోనే వాటిని వదిలేశామని, కానీ తెలుగుదేశం పార్టీ మాత్రం లేని సమస్యలను సృష్టించి, అసలు విషయాలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. "ఇది చంద్రబాబు గారికి పాత అలవాటే. బలహీనులు, అసమర్థులు, పిరికివాళ్లు, సత్తా లేనివాళ్లు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారు" అని సజ్జల వ్యాఖ్యానించారు.

# ఒక్కొక్క కార్యాలయానికి రూ.10 లక్షలు ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం గల భారతీయుల్లో 30% తెలుగువారేనని, ఈ ప్రగతిని కొనసాగించాలన్నారు.

**అభివృద్ధి, సంక్షేమ హామీలు**

ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని, 'తల్లికి వందనం' ఈ నెలలోనే ప్రారంభించి, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. దీపం పథకం లబ్ధిదారులకు నేరుగా నగదు జమ చేస్తామన్నారు. పోలవరం 2027 నాటికి, అమరావతి 2028కి, భోగాపురం విమానాశ్రయం 2026 నాటికి పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు వేగవంతం చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా, కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించగా సీఎం అభినందించారు.

# 70 ఏళ్ల వృద్ధుడైన కొమ్మినేనిని అరెస్ట్ చేయడం కక్షసాధింపులకు పరాకాష్ఠ

- మొదటి పేజీ తరువాయి

అధికార దుర్వినియో గానికి పాల్పడుతూ, భిన్నాభిప్రాయాలను అణచివేస్తోందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమని విమర్శలు గుప్పించారు. కొమ్మినేని అరెస్టు ఈ కోవలో జరిగిన కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ట్వీట్ చేశారు.

"ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ప్రజాస్వామ్యం, చట్టం, న్యాయం ఖూనీ అయిపోతున్నాయి. ప్రజలు, ప్రజాస్వామ్యవాదుల్ని, మేధావుల్ని, జర్నలిస్టుల్ని భయకంపితుల్ని చేస్తున్నారు. ఏడాది కాలంగా చంద్రబాబు గారు చేస్తున్న అరాచకపు, అన్యాయ పాలనపై ప్రజల తరఫున వీరెవ్వరూ గొంతెత్తకుండా, ఏడాది తన దుర్మార్గపు పాలన, తన మోసాలు, తన అవినీతి, తన వైఫల్యాలపై స్వరం వినిపించకుండా చంద్రబాబుగారు తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అణచివేయడానికి యత్నిస్తున్నారు.

తాను చేయని వ్యాఖ్యలకు 70 ఏళ్ల వృద్ధుడైన, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుగారిని అరెస్టు చేసి కక్షసాధింపుల విష సంస్కృతిని పతాక స్థాయికి తీసుకెళ్లారు. సహజంగా ఒక డిబేట్ జరిగేటప్పుడు, వక్తలు మాట్లాడే మాటలకు, యాంకర్‌కు ఏం సంబంధం? సహజంగానే ఓ డిబేట్‌లో వక్తలు కొందరు అనుకూలంగానూ, కొందరు వ్యతిరేకంగానూ మాట్లాడుతూ ఉంటారు. కొన్ని టీవీ ఛానళ్లలో వ్యక్తిత్వాలను హననం చేస్తూ చాలామంది గెస్టులు మాట్లాడిన సందర్భాలు గతంలో మనం చూడలేదా? ఇప్పటికీ కొనసాగడం లేదా?

ప్రజల తరఫున మీడియా నిలవకూడదని, చంద్రబాబుగారు చేసిన తప్పులను ప్రశ్నించకూడదని ఒక పథకం ప్రకారం లేని వాటిని ఆపాదిస్తూ, టాపిక్‌లను డైవర్ట్ చేస్తూ, వక్రీకరిస్తూ, సాక్షి మీడియాపైనా దాడులు చేయిస్తున్నారు. కొమ్మినేనిగారిపై చంద్రబాబు కక్ష కట్టడం ఇది తొలిసారికాదు. గతంలోనే ఆయన ఉద్యోగాన్ని ఊడగొట్టాడు. ఆయన నిష్పక్షపాతంగా డిబేట్లు చేయడం తట్టుకోలేక 2014-19 మధ్య ఆ ఛానల్‌పై ( గతంలో, సాక్షి కాదు) ఆంక్షలు విధించారు. ఇప్పుడుకూడా తనకు మద్దతుగా లేవన్న కారణంతో ఆయా ఛానళ్లను నియంత్రిస్తూ కక్షసాధిస్తున్నారు. కొమ్మినేని గారి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబుగారూ.. ప్రజలు మీకు ఇచ్చిన అధికారం ఐదేళ్లే. అందులో ఏడాది గడిచిపోయింది. నాలుగేళ్ల తర్వాత మీరు చేసిన అన్యాయాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగానికి ప్రజలకు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని, చేసిన తప్పులకు బాధ్యత వహించాల్సి ఉంటుందని గుర్తుపెట్టుకోండి. చెడు సంప్రదాయాలకు నాందిపలుకుతూ ఇవాళ ఏది విత్తుతారో, రేపు అదే పండుతుంది, అది రెండింతలవుతుందని మర్చిపోకండి" అంటూ జగన్ హెచ్చరించారు.

# ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం.. ఒకేసారి 479 డ్రోన్లతో దాడి!

- మొదటి పేజీ తరువాయి

20 క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడినట్లు కీవ్ వాయుసేన వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడులు ప్రధానంగా మధ్య, పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

**కీవ్ ప్రతిఘటన.. అంతర్జాతీయ ఆందోళన**

రష్యా ప్రయోగించిన ఆయుధాల్లో అత్యధిక భాగం తమ గగనతల రక్షణ వ్యవస్థలు మార్గమధ్యంలోనే కూల్చివేశాయని ఉక్రెయిన్ ప్రకటించింది. మొత్తం 277 డ్రోన్లు, 19 క్షిపణులను నిర్వీర్యం చేసినట్లు పేర్కొంది. కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలిగాయని వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై తెల్లవారే వరకు కొనసాగుతున్నాయి.

ఇటీవల కాలంలో మాస్కో పౌర నివాసాలపై దాడులకు పాల్పడుతోందన్న విమర్శలు అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్నాయి. ఈ దాడుల కారణంగా ఇప్పటివరకు సుమారు 12,000 మంది ఉక్రెయిన్ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

**రష్యా నౌకాదళానికి పుతిన్ కొత్త దిశ**

ఉక్రెయిన్‌పై వైమానిక దాడులను తీవ్రతరం చేయడంతో పాటు, రష్యా తన నౌకాదళాన్ని బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించింది. ఈ మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తమ దేశ నౌకాదళం కోసం రూపొందించిన సరికొత్త వ్యూహానికి ఆమోదముద్ర వేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ నౌకాదళంగా రష్యా నేవీని తీర్చిదిద్దడమే ఈ వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషెవ్ వెల్లడించారు. అయితే, ఈ ప్రణాళికకు సంబంధించిన మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత రష్యా మూడో అతిపెద్ద నౌకాదళాన్ని కలిగి ఉంది.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

## పరిష్కార మార్గాలు చూపాలి

## జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



పెన్ పవర్, అమలాపురం,జూన్ 9 :

అర్జీదారుల నుండి అందిన అర్జీలపై సత్వరమే స్పందించి నిర్దేశిత గడువులోగా పూర్తి నాణ్యత తో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ రాజకు మారి, కలెక్టరేట్ పరి పాలనాధికారి కే కాశీ విశ్వేశ్వరరావు, డి ఆర్ డి ఏ, డ్వామా పథక సంచా లకులు జయ చంద్ర గాంధీ మధుసూదన్లు అర్జీదారుల నుండి సుమారుగా 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికిరాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదు ల పరిష్కార వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఆ దిశగా అంకితభావం, జవాబు దారితనంతో సేవలందిం చాలని ఆదేశించారు. అర్జీదారుల సంతృప్తే కొలమానంగా అధికారు లు అత్యంత నాణ్యత ప్రమాణాలతో అర్జీలను పరిష్కరించి అవే అర్జీలు అదే అంశంపై పునరావృ తం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నా రు. అర్జీదారులు మండల స్థాయి సమస్యలను మండల స్థాయిలోనే అందించి పరిష్కార మా ర్గాలు పొందాలన్నారు జిల్లాస్థాయి ఫిర్యాదులను జిల్లాస్థాయిలో సమర్పించాలన్నారు. పాలనను చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో కూడా పి జి ఆర్ ఎస్ సేవలను ప్రభు త్వం విస్తరించిందని తెలిపారు. ఆయా స్థాయి ఫిర్యాదులను ఆయా స్థాయిలలోనే సమర్పించి తగు పరిష్కార మార్గాలు కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని ఈ జ్యోతిలక్ష్మి దేవి, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను వర్చువల్ విధానంలో ప్రారంభించిన సీఎం

కాకినాడ.పెన్ పవర్ జూన్ 9 :

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ద్వారా 2047 నాటికి 15 శాతం వృద్దిరేటుతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా సోమవారం మధ్యాహ్నం 26 జిల్లాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లను,175 నియోజక వర్గ విజన్ యాక్షన్ యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రాజధాని అమరావతి నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి, జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కలెక్టరేట్ కోర్టు హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా ఆర్థిక అసమానతలను తొలగించడం, నైపుణ్యాల అభివృద్ధి , మానవ వనరుల శిక్షణ, ఉద్యోగాల కల్పన, అగ్రి టెక్, గ్లోబల్ బ్రాండింగ్, గ్రీన్ ఎకానమీ, ఎనర్జీ ఎఫిషెన్సీ, వాటర్ సెక్యూరిటీ, అంతర్జాతీయ లాజిస్టిక్స్ కల్పన వంటి అంశాలలో విజన్ ప్లాన్ యూనిట్లు పనిచేస్తాయన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యం, సంపద, సంతోషాలు వెల్లివిరిసే సమాజంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ లకు చైర్ పర్సన్ గా జిల్లా ఇన్-చార్జి మంత్రి, వైస్ చైర్ పర్సన్ గా స్థానిక ఎంపి, ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్ పర్సన్ గా జిల్లా కలెక్టర్, సభ్యులుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పి చైర్పన్, మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, కన్వీనరుగా ముఖ్యప్రణాళికాధికారి వ్యవహరిస్తారు. నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లకు సంబంధిత నియోజక



100 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలు జరుపుకునే 2047 నాటికి భారత దేశాన్ని 3వ పెద్ద గ్లోబల్ ఆర్థిక వ్యవస్థగా మలచేందుకు కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ విజన్ లక్ష్యాన్ని చేపట్టగా, రాష్ట్రాన్ని 42 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ చేపట్టామని తెలిపారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలలోని స్థానిక వనరులు, ప్రధాన రంగాల సమర్ధ వంతంగా వినియోగించేందుకుంటూ ఈ లక్ష్యాలను ప్రణాళికా బద్దంగా శరవేగంగా సాధించేందుకు జిల్లా, నియోజక వర్గ విజన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేసామన్నారు. ఈ విజన్ ప్లాన్ యూనిట్ల లక్ష్యాలను సాకారం చేయడంలో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి మూడు నెలల కొకసారి ఈ యూనిట్ల పనితీరును విశ్లేషించడం జరుగుతుందన్నారు. పి4 వర్గ ఎమ్మెల్యే చైర్ పర్సన్ గాను, ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్ పర్సన్ గా నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్, కన్వీనరుగా నియోజవర్గ కేంద్ర ఎంపిడిఓ, సభ్యులుగా టెరిటోరియల్ నియోజక వర్గ ఎంఎల్సీ, మున్సిపాలిటీలు, నగరపంచాయితీల చైర్ పర్సన్లు, సంబంధిత ఆర్డిఓ, మున్సిపల్ కమీషనర్లు, తహశిల్దారులు, ఎంపిడిఓలు సభ్యులుగా ఉంటారు. నియోజక వర్గ విజన్ ప్లాన్ యూనిట్ల కార్యాలయాల ఏర్పాటుకు ఒక్కక్క యూనిట్ కు 10 లక్షలు నిధులు ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు,) పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ జె.వెంకట్రావు, సిపిఓ పి.త్రినాద్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మ ణరావు తదితరులు పాల్గొన్నారు.



## నేడు మరిడమ్మ ఉయ్యాల తాళ్ళ ఉత్సవం

పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 9 :

పెద్దాపురం మరిడమ్మ అమ్మ వారి ఉయ్యాలతాళ్ళ ఉత్సవం ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి పేర్కొన్నారు. జేష్ఠ శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకొని అమ్మ వారి జాగరణ ఉత్సవానికి 15 రోజుల ముందు ఈ ఉయ్యాల తాళ్ళ ఉత్సవాన్ని నిర్వహించడం ఆచారంగా వస్తోందని తెలిపారు. ఈనెల 24 నుంచి జూలై నెల 31వ తేదీ వరకు అమ్మవారి ఆషాడ మాస జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నట్లు ఆమె వెల్లడించారు.

## 11 ఏళ్లు మోదీ సుపరిపాలన

## దేశ అభివృద్ధి మార్క్

### ఆత్రేయపురంలో సేవా కార్యక్రమాలు





ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 09,

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల సుపరిపాలన సందర్భంగా దేశవ్యాప్తంగా బీజేపీ పార్టీ చేపట్టిన “సేవా, సుసంపన్న పాలన, అభివృద్ధి” కార్యక్రమాల్లో భాగంగా ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు.రాష్ట్ర బీజేపీ పిలుపుతో అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అరబా సత్యనారాయణ, అధ్యక్షతన సోమవారం గ్రామ సచివాలయాన్ని, ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను, అలాగే జల జీవన్ మిషన్ కింద నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను బీజేపీ నేతలు ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామ పింఛనుదారులను స్వయంగా కలిసిన వారు, వారి అభిప్రాయాలు, అవసరాలను తెలుసుకున్నారు.బీజేపీ నేతలు మాట్లాడుతూ, “నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతోంది. ప్రతి గ్రామానికి కేంద్ర పథకాల మేలు చేకూరాలనే లక్ష్యంతోనే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు శిష్ట సూర్య కుటుంబరావు, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గూడవల్లి రాంబాబు, లీగల్ సెల్ నుంచి అల్లు భాస్కరరావు, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చేకూరి రమేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## దొంగలు బాబోయ్ దొంగలు

### హడలిపోతున్న జనం

వై రామవరం, పెన్ పవర్,జూన్ 9 :

మండలంలో దొంగలు రెచ్చిపోయి, దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలను హడలెత్తిస్తున్న సంఘటనలు మండలంలో చోటు చేసుకుంటున్నాయని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో చవిటి దిబ్బల గ్రామంలో జిడిపిక్కల వ్యాపారి మోటార్ సైకిల్ డిక్కీ లో నుండి డబ్బులున్న సంచిని దొంగిలించారని, వై రామవరం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో మేకలను, మోటార్ సైకిళ్ళను, కోడిపుంజులను, సోలార్ ప్యానల్ లను, ట్రాక్టర్ల బ్యాటరీలను, పెట్రోలు నిత్యం ఏదో ఒక మూలన దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఈనెల ఆరవ తేదీన చవిటి దిబ్బల లో కిరాణా షాపు వద్ద జరిగిన సంఘటన సీసీ కెమెరాలో రికార్డు కావడంతో దొంగలు బయటపడ్డారని తెలిపారు. చవిటి దిబ్బలు, వై రామవరం సెంటర్లలో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగలు దొరికే పరిస్థితులు ఉంటాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## వృద్ధులకు రేషన్ సరుకులు పంపిణీ

### లబ్ధిదారులు హర్షం



పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-09:

మండలంలోని మార్టేరు గ్రామంలో దేవాంగులపేటలో 65 సంవత్సరాలు నిండిన వృద్ధులకు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కారేపల్లి భాస్కరరావు, మజ్జి అచ్యుతరావు రేషన్ సరుకులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ సరుకులు బ్లాక్ మార్కెట్ తరలిపోకుండా ఎండియు వాహనాలను రద్దుచేసి నేరుగా లబ్ధిదారులుకే సరుకులు పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ పంపిణీ విధానంలో అవినీతి చోటు చేసుకుందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ పంపిణీ విధానం ద్వారా లబ్ధిదారులు తాము ఎప్పుడైనా వీలున్న సమయంలో తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్టేరు టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి రాజేష్, రొబ్బి భాస్కరరావు మరియు 2వ వార్డు పంచాయతీ నెంబర్ పిసిని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న హారిక

ఆలమూరు, పెన్ పవర్, జూన్ 09

పెదపళ్ళకు చెందిన పిల్లి హారిక షైనింగ్ స్టార్ పురస్కారం అందుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ఈ ఏడాది షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానం చేసింది. ఆలమూరు డాక్టర్ బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో చదువు పూర్తిచేసిన హారిక 587 మార్కులు సాధించి, పురస్కారానికి ఎంపికైంది. సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా తల్లిదండ్రులు పిల్లి శ్రీనివాస్, విజయ దంపతుల సమక్షంలో హరికకు రూ.20వేల నగదు, ప్రశంసా పత్రంతో పాటు మెడల్ ను కలెక్టర్ మహేష్ కుమార్ అందజేశారు. షైనింగ్ స్టార్ పురస్కారం అందుకున్న హారికను పలువురు అభినందించారు.



# రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీలలో బంగారు పతకాలు సాధించిన జోత్స్న



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 09**

ఆదివరస రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీలలో మాచవరం శివారు కొత్తపాలెంకు చెందిన రాయుడు జోత్స్న నాలుగు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ నెల 8వ తేదీన గుంటూరు జిల్లా పెదనందిపాడులో జరిగిన ఆదివారస మొదటి రాష్ట్ర స్థాయి కర్ర సాము పోటీలలో జోత్స్న పాల్గోని అత్యంత ప్రతిభ కనబర్చింది. ఈ పోటీలలో నాలుగు బంగారు పతకాలతో పాటు, వెండి పతకం సాధించి ప్లెయిర్ ఆఫ్ ద టోర్నమెంట్ను కైవసం చేసుకుంది. బంగారు పతకాలను కైవసం చేసుకున్న జోత్స్నను కోచ్ మణికంఠ, పలువురు ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, స్థానికులు అభినందించారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 09**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల క్రేంద్రమైన అంబాజీపేట లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో పార్టీలకతీతంగా




నాయకులు అలాగే అధికారులు, గ్రామస్తులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంత అవసరమో తెలియజేసే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి స్థానిక ప్రధాన కూడలివరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ యోగా యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేసినందుకు ప్రభుత్వం నెల రోజుల పాటు కార్యక్రమాలు రూపొందించిందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడే ఈ యోగా పై ప్రజల్లో చైతన్య తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలు యోగా యొక్క ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ ర్యాలీలో ఇన్ చార్జ్ ఎమ్.పి.డి.వో జి. భీమారావు, బొంతు పెదబాబు, ఎమ్. పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు, దాసరి వీరవెంకట సత్యనారాయణ, మైపాల తాతాజీ, మట్టపర్తి సాంబశివరావు, రవణం రాము, మేడిది శ్రీ ను, కార్యదర్శి కె. సత్యనారాయణ, యలమంచిలి బుచ్చిబాబు, నాయకులు, గ్రామపంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, ఆశా కార్యకర్త లు, ఏఎన్.ఎమ్ లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం వైద్యుల సూచనలు పాటించాలి



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 09**

ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతినెలా 9ననిర్వహించే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారిణి డా. టి. దివ్య శ్రీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారిణి మాట్లాడుతూ గర్భిణీ లు క్రమం తప్పకుండా మందులు, పోషకాహారం తీసుకుంటూ వైద్యుల సూచనలు పాటించడం ద్వారా సురక్షిత కాన్పులు జరుగుతాయన్నారు. 22 మంది గర్భిణి లకు అరోగ్య పరీక్షలకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. రావుపాలెంకు చెందిన ఎం. ఏ. వెంకటరెడ్డి సహకారంతో భోజన వసతులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ సి సిబ్బంది, ఆశా లు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## యోగాసనాలు వేస్తున్న అధికారులు ప్రజలు

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 09:**

ప్రతి ఒక్కరూ యోగాను చేయడం అలవాటు చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. యోగాంధ్ర ప్రచారంకార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక సీతానగరం మండలంలోని బస్టాండ్ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు ప్రధాన రహదారిపై మండల అధికారులుఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా ప్రజలందరూ శారీరిక దృఢత్వాన్ని పెంచుకోవడంతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చున్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో యోగాను చేసుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఏపిమ్ జిలాని, వీఆర్వోలు, వీఆర్ఏలు, వైద్యశాఖ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# యోగా విశిష్టతను విశ్వవ్యాప్తం చేయాలి

## తాసిల్దార్ కేజే ప్రకాశ్ బాబు,ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపిడివో ఏ రాజు.







**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 09 :**

భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను విశ్వవ్యాప్తం చేస్తూ, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తాసిల్దార్ కేజే ప్రకాశ్ బాబు,ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపిడివో ఏ రాజు అన్నారు. వారి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగ పై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క వ్యక్తి యోగ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,ప్రతిరోజు నిత్యవసరంగా ఒక గంట పాటు ఏదో ఒక వ్యాయామం చేయాలని, ఇప్పటి కంప్యూటర్ కాలంలో ప్రతి మనిషి కూడా బిజీ బిజీ గా ఉండటంతో మనశ్శాంతి లేకుండా ఒత్తిడికి లోనై అనేక రకాల జబ్బులకు లోనుఅవుతున్నారన్నారు. ఇటువంటి వ్యక్తులకు యోగా నే పరిష్కారమని, యోగా,ధ్యానం వలన మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఈదల నల్లబాబు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామానుజుల శేషగిరిరావు, హౌసింగ్ ఏఈ డి శ్రీనివాస్,ఏపీవో జి అరుణ కుమారి,ఆర్డబ్ల్యుసి ఏఈ పద్మ,పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే




**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,జూన్ 9**

పతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు సూచించారు. సోమవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు .మండల కేంద్రం నుండి తహసిల్దారు కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నెలరోజులపాటు యోగాంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉండి మనశ్శాంతి కలుగుతుందని అన్నారు. యోగా వలన మానవ శరీరంలోని అన్ని అవయవాలు సమృద్ధిగా పనిచేస్తాయని అన్నారు. కనుక ప్రతి ఒక్కరు యోగాపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చిరి జగదాంబ, ఎంపీపీ కోర్స పోచమ్మ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, తహసిల్దారు ఉదయ్ నాయక్, ఎంపీడీవో నిఖిల్, సిఐ బి వెంకటేశ్వరరావు, నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కొప్పుల సత్యనారాయణ, గంధం వెంకటేశ్వరరావు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేశవరం, జెడ్.మేడపాడు

# ఆర్ఓబీలకు గ్రీన్ సిగ్నల్

**మండపేట. పెన్ పవర్. జూన్ 9 :**

కేశవరం జెడ్.మేడపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జి ( ఆర్ ఓ బీ) ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలవగా కేశవరం, జెడ్.మేడపాడు మాత్రమే కాకుండా కడియం, అనపర్తి ప్రాంతాల్లో కూడా ఆర్ఓబీ నిర్మాణాలకు అనుమతులు లభించాయని చెప్పారు. ఈ నాలుగు బ్రిడ్జ్ ల నిర్మాణానికి రూ.200 కోట్ల వ్యయంతో టెండర్లు ఆహ్వానించారని ఆయన వెల్లడించారు. ఈ నెల 23వ తేదీ టెండర్ల దాఖలుకు చివరి తేదీగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్‌కు ఎమ్మెల్యే వేగుళ్ళ కృతజ్ఞతలు తెలిపారు.



# భగవాన్ బిర్సా ముండా దాదా 125 వ వర్ధంతికి ఘన నివాళి



**చింతూరు, పెన్ పవర్, జూన్ 9:**

పేగ పంచాయతీ సూరకుంట గ్రామంలో గోటుల్, గోండ్వాన అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో, కో ఆర్డినేటర్ సోడే శ్రీను అధ్యక్షతన భగవాన్ బిర్సా ముండా 125 వ వర్ధంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పీసా సెక్రటరీ, యూత్ ప్రెసిడెంట్ సోయం అర్జున్



మాట్లాడుతూ, బిర్సా ముండా యొక్క నాయకత్వం, అతి చిన్న వయసులో చేసిన గిరిజన ఉద్యమ సారథ్యన్ని స్మరించుకున్నారు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝూర?ండ్ అటవి ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించి బ్రిటిషర్లను గడగడ లాడించిన యోధుడినీ గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆదివాసీల కోసం పోరాటం చేసిన యోధులను ఎవరు కూడా మర్చిపోకుండా వారి ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ పూజారి తోడం జోగయ్య , యూత్ జాయింట్ సెక్రెటరీ తోడం సుబ్బరాజు , తోడం శ్రీవణ్య, గోరం రమేష్ , తోడం ముద్దరాజు , కట్టం శ్రీరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మనవడు పుట్టినరోజుకు మైరాల ప్రభుత్వాసుపత్రిలో మజ్జిగ పంపిణీ



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 9:**

మనవడు బద్ది షన్విత్ పుట్టినరోజు సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిహెచ్సీ చైర్మన్ వాగు రాజేష్ మాట్లాడుతూ గత ఎనిమిది వారాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని, ఈరోజు మైరాల నాగేశ్వరరావు మనవడు బద్ది షన్విత్ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేపట్టడం జరిగిందని షన్విత్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నాగేశ్వరరావు చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బుగత శ్రీనివాస్,రాతి కింద సతీష్,స్వరూప్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాంధ్ర-25ను విజయవంతం చేయండి






## కమిషనర్



ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 9:
యోగాంధ్ర- 25 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక పరమేశ్వర పిరమిడ్ జ్ఞాన మందిరంలో యోగా శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. యోగా గురువు రాజశేఖర్ మాస్టారు శిక్షణలో నగర పంచాయతీ ఉద్యోగులు, మహిళలు, ఔత్సాహికులు పాల్గొని యోగాను అభ్యసించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కుదుటపడుతుంది అని, మానసిక ఒత్తిడి తగ్గి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలరని అన్నారు. అనంతరం జరిగిన ప్రజా అవగాహన యోగా ఔన్నత్యం గురించి ప్రజలకు తెలియజేసేందుకు ర్యాలీ నిర్వహించారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న జరిగే యోగాంధ్ర-25 ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఏలేశ్వరం పట్టణ పరిధిలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ ఉద్యోగులు, యోగ రాజు మాస్టర్,జట్ల సోమరాజు మాస్టర్,పారేపల్లి వెంకటరమణ , నగర పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు ప్రభుత్వ ప్రోత్సాహం



తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 9:
ఇటీవల విడుదలైన 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షైనింగ్ స్టార్స్ అవార్డు ద్వారా సత్కరించి నగదు 20 వేలు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ తో ప్రోత్సహించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆధ్వర్యంలో సోమవారం రాజమండ్రి శ్రీ త్యాగరాజ నారాయణ సేవా సమితి ప్రాంగణంలో షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ ప్రధానం చేశారు. మండలంలోని తాళ్లపూడిలో మాంటిస్సోరి హైస్కూల్ నుండి శిరిగినీడి సత్యదేవ్, చెరుకు సుమాంజలి, బండారు మేఘన, కూన రేణుక, మేకా లక్ష్మీ భవ్య లను మంత్రి నిమ్మల రామానాయుడు షైనింగ్ స్టార్స్ ప్రతిభ పురస్కారంతో సత్కరించారు. కరస్పాండెంట్ వివి అనీష్ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర ఎస్సి కమీషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బల రామకృష్ణ, అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జాయింట్ కలెక్టర్ చిన రాముడు, మున్సిపల్ కమీషనర్ శ్రీ నికేతన్, పలువురు విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మాజీమంత్రి తోట పరామర్శ



జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 9:
జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన రావుల కొండలరావు భార్య లక్ష్మి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట జగ్గంపేట మండల వైసీపీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, నాయకులు గుర్రం మహాలక్ష్మి (అబ్బు), దొడ్డ సూరిబాబు, బండి నాగేశ్వరావు, గనిశెట్టి పార్వతీశ్వరరావు, బండి శంకరయ్య, లింగం శెట్టి సంజయ్, చినబోయిన కృష్ణ, రావుల చిట్టిబాబు, రావుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలి





పెన్ పవర్ చల్లపల్లి జూన్ 9
నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా తయారు చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. సోమవారం అవనిగడ్డలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సమావేశం జరిగింది. ముందుగా ఈ మేరకు సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ అధికార యంత్రాంగంతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఏర్పాటు గురించి రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని సూచించారు. నియోజకవర్గ స్థాయి ప్రణాళికలో ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్.అండ్.బీ, పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ప్రాజెక్ట్స్, టూరిజం శాఖల ద్వారా ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రస్తుత ప్రతిపాదనలు, నూతన అంచనాలతో నివేదిక తయారు చేయాలని సూచించారు. 2047 వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు కృత నిశ్చయంతో భాగస్వాములు కావాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పది సూత్రాల ప్రణాళిక సమర్థవంతంగా అమలు కావాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలు బాధ్యతగా పని చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పది సూత్రాల అమలులో భాగంగా ప్రైమరి, ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లలో 15 శాతం పురోగతి సాధించాలన్నారు. పీ4 ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే వేడుకలు, నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, నూతన అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపనలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు.

## జిల్లా కలెక్టర్ చేతులు మీదగా అవార్డులు అందుకున్న విద్యార్థులు









దేవీపట్నం,పెన్ పవర్,జూన్09:
మండలంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు,దామనపల్లి ఆశ్రమ పాఠశాల నుండి ఒక విద్యార్థి షైనింగ్ స్టార్స్ ప్రతిభ అవార్డులను అందుకున్నారు.సోమవారం పాడేరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,కూటమి నాయకులు విద్యార్థులకు రూ 20 వేలు మెమెంటో,సర్టిఫికెట్ అందజేశారు.దేవీపట్నం మండలానికి నాలుగు ప్రతిభా అవార్డులు రాగా అందులో మూడు ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు వచ్చాయి.జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం మధుర అనుభూతి కలిగించిందని విద్యార్థులు అన్నారు.ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవిల్లి ముత్యాలరావు,దామనపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొంకు చంద్రకళ,తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సామిరెడ్డి వీరభద్ర రామకృష్ణ,ఉపాధ్యాయులు,షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న విద్యార్థులను అభినందించారు.

## ఆదివాసి గృహాలకు, వ్యాపారస్తులకు నష్టం లేకుండా చూడాలి

### రహదారి విస్తరణలో తహశీల్దార్‌కి వినతి పత్రం

చింతూరు, పెన్ పవర్, జూన్ 9:
చింతూరు డివిజన్లోని చింతూరు ఎర్రంపేట గ్రామాలలోరహదారి విస్తరణలో భాగంగా ఆదివాసీలు నిర్మించుకున్నటువంటి గృహాలు మరియు దుకాణములకు నష్టం వాటిల్లకుండా చూడాలని చింతూరు తాశీల్దారు చిరంజీవి ని కలిసి దరఖాస్తు ఇవ్వడం జరిగింది, ఆదివాసి



నిరుద్యోగులు ఇప్పుడిప్పుడే చిన్న చిన్న ఆదివాసి వ్యాపారస్తులు జీవనం సాగిస్తున్నారని మొత్తం చింతూరు, ఎర్రంపేట లో 30 కుటుంబాలు జీవన ఉపాధి కోల్పోతున్నారు వారికి చింతూరు మరియు ఎర్రం పేట గ్రామాల్లో ప్రభుత్వ స్థలం కేటాయించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి వ్యాపారస్తులు మడివి రాజు, కారం సాయిబాబు, సవలం భద్రయ్య, జల్లి నరేష్, మీడియం కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సజ్జలను కలిసిన వైసీపీ యువ నేత రాంజీ

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 9:
తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసిపి రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని సోమవారం జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ యువనేత తోట రాంజీ కలిశారు. రాంజీను రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించినందున సజ్జల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం లోని పలు అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గ కార్యకర్తలకు అండగా నిలవాలని పార్టీ ఎప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు ఉన్నారు.



## సామాజిక నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే జోగేశ్వరరావు, వేగుళ్ళ లీలాకృష్ణ



**మండపేట. పెన్ పవర్. జూన్ 9:**
ఏడిద సీతానగరం గ్రామంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో, ఎల్.వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞానా సంస్థ వారి సౌజన్యంతో సోమవారం సామాజిక నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ గారు ప్రారంభించారు. కూటమి నాయకులు వారికి పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించారు. తొలుత వైద్యులు ఎమ్మెల్యే జోగేశ్వరరావు గారికి, వేగుళ్ళ లీలాకృష్ణ గారికి కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతానగరం వంటి మారుమూల గ్రామాల్లో ఇటువంటి వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. నిపుణులైన కంటి వైద్యులుచే కంటికి సంభందించిన శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మన శరీరం, మనసును ఆధీనంలో

# ఉంచుకోనేందుకు యోగ

## ఎం.పి.డి.ఒ. బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 9**
మండల ప్రజా పరిషత్ కార్యాలయము వద్ద సోమవారం మండల స్థాయి యోగంధ్ర ర్యాలీ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎం.పి.డి.ఒ. బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, తహసిల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు, స్వయం సహయక సంఘాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నరు. అనంతరం ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకొనేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దివి. 2025. 06.16వ వాడపల్లి గ్రామములో జరిగే యోగా కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. తదనంతరం మండల స్థాయిలో యోగాంధ్ర ర్యాలి కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు.



# మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ



**వై.రామవరం, పెన్ పవర్, జూన్ 9 :**
మండల కేంద్రమైన వైరామవరంలో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సోమవారం ఉదయం యోగాంధ్ర ర్యాలీ నిర్వహించినట్లు ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి సచివాలయం పరిధిలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయుష్ డాక్టర్ శ్రీహరి, యార్లగడ్డ సర్పంచ్ పి.పద్మావతి, దాలిపాడు పాఠశాల పిడి మంగయమ్మ, పనసల పాలెం పిఈటి, ఎంఎంఎస్ అధ్యక్షులు, వైరామవరం సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి పాల్గొన్నారు.

# యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

## ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్, జూన్9**
యోగా అంటే ఆశయాలు మాత్రమే కాదని అదో మహోన్నత సాధనం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా కొత్తపేట మండలం వాడపాలెం పంచాయితీ కార్యాలయంలో సోమవారం జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన కాలంలో యోగులు,ఋషులు మానవాళికి అందించిన అమూల్యమైన కానుక అని తెలిపారు.యోగా సాధన ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని కోరారు.మనసును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే శక్తి యోగా సాధన ద్వారా సాధ్యమవుతుందన్నారు.ఇలాంటి మహోన్నతమైన యోగా సాధనకు ప్రపంచ దేశాలు సైతం ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు.ప్రాంగణంలో అందరి చేత యోగా ప్రతిజ్ఞ చేయించిన అనంతరం గ్రామంలో యోగా అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే సత్యానందరావు నిర్వహించారు.



# తూర్పులక్ష్మీపురంలో యోగాంధ్రా ప్రచార ర్యాలీ

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 9:**
మండల పరిధిలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో యోగాంధ్ర-25 పై ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఏలేశ్వరం మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ సూచనల మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో భాగంగా గ్రామపంచాయితీ ఆవరణలో యోగాసనాల అభ్యాసం చేశారు. అనంతరం గ్రామంలో లో యోగా పై అవగాహన ర్యాలీచేపట్టారు.గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి సత్య రాణి నాగభార్గవిల ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో యోగ పై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ ద్వారా మానసిక ఉత్తేజం,ఏకాగ్రతపై పట్టు, పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయని, ఆరోగ్య దాయక అవసరాలు గా యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా కొంత సమయం కేటాయించి యోగ చేయటం ద్వారా ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఉప సర్పంచ్ బూరెల అప్పారావు, వార్డు సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, గ్రామ వివిధ శాఖల అధికారులు, ఆశా వర్కర్స్,అంగన్వాడీ సిబ్బంది,వెలుగు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ఏలేరు నిర్వాసిత కుటుంబాలకు

## వైఆర్‌సి మిగులు ఇళ్ల స్థలాలుగా

# కేటాయించాలి

### హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇంకా అర్హులైన 139 మంది కి ఇళ్ళ పట్టాలి ఇవ్వాలి

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 9:**
ఏలేరు నిర్వాసిత కుటుంబాలకు వై ఆర్ సి లో నిరర్థకంగా ఉన్న మిగుల భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని కోరుతూ మండల తాసిల్దార్ కుసరాజు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. సిపిఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకత్వంలో అర్హులైన నిర్వాసిత కుటుంబాల గూడు లేని పేదలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద 200 మందినిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ( ఎమ్ ఎల్) వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ నిర్మాణానంతరం సాయిబాబా మెట్ల వద్ద వై ఆర్ సి కి సంబంధించిన ప్రభుత్వ మిగులు నిరర్థకంగా ఉన్నాయి. వీటిని రిజర్వాయర్లో భూములు కోల్పోయిన రైతు కుటుంబాల పిల్లలకు, అక్కడ14 గ్రామాల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేసిన గూడు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కొరకు ఇవ్వాలని ప్రభుత్వాన్నికి అర్జీ పెట్టుకోవడం జరిగిందన్నారు., వై ఆర్ సి మిగులు మొత్తం 9.ఎకరాల.19 సెంట్లు భూమిని, పెద్దాపురం డివిజనల్ సర్వేలు, సర్వే చేసి రిపోర్టు ఇవ్వడం జరిగింది దీని ఆధారాన్ని చేసుకునిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారిని ఆశ్రయించగా పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని హైకోర్టు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం పేదల ఆవేదన అర్థం చేసుకోకపోగా ఇల్లు లేని నిరుపేదలను గా నిర్దాక్షిణ్యంగా గాలికి వదిలేసింది. ఇకనైనా ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యల అర్థం చేసుకుని ఇల్లు లేని నిరుపేదలకు వై ఆర్ సి మిగులు భూమిని నిలబట్టాలుగా పేదలకు పంపిణీ చేసి న్యాయం చేయాలని కోరుతన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు గంటేటి నాగమణి, గుమ్మడి పాదాలమ్మ, కందుల వరలక్ష్మి,వడ్డాది గంగాభవాని, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనంద్ పాల్, ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు కందుల కృపా ప్రసాద్, గోనాపు సాయి, కొంతం రాజు,సందక ప్రసాద్, కరోతు శ్రీను, అంకం రెడ్డి రాజా, వడ్డాది గంగాభవాని,తిర్రి గంగాభవాని, ఆలేటి రాజారావు, పోరాట కమిటీ సభ్యులు, వినోద్ మిశ్రా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# యువత పరిశ్రమల స్థాపన కై ముందుకు రావాలి

## ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి





**కె గంగవరం పెన్ పవర్ జూన్ 9:**
యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు సద్విని చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.సోమవారం రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్,పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. ఎమ్మెస్ ఎంఈ ల ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి ఒక్క అడుగు ముందుకు వస్తే పూర్తి సహకారం అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంతో పాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ ఎం ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ ల ద్వారా సూచనలు, సలహాలు అందించి, బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్ ఎం ఇ రాష్ట్ర చైర్మన్ శివ శంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామిక ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నతంగా స్థిర పడేందుకు కృషి చేయాలన్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.
ఫ్లిప్ కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని ( ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని, ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్స్ ఫ్లిప్కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్లిప్కార్ట్ లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, మీరు తయారు చేసిన ప్రోడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలననే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్ కు ఆహ్వానించారని తెలిపారు. అనంతరం కోనసీమ సమ్మిట్ పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్, ఎమ్మెస్ ఎంఈ చైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువకులు మహిళలు సమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వారి సమస్యలను నివృత్తి చేశారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం గారు, పరిశ్రమల శాఖ జీఎం ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి, సీడప్ జేడియం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ, ఎడి హ్యాండ్లూమ్స్ పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్, మత్స్యశాఖ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ప్రసంగి ఆదినారాయణ, చిక్కాల దొరబాబు, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున యువతీ యువకులు హాజరయ్యారు.

# జీవనశైలిలో యోగా భాగం కావాలి

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 9 :**
ప్రతీ ఒక్కరి దైనందిన జీవనశైలిలో యోగా ఒక భాగం కావాలని టీడీపీ నాయకుడు మేడిది శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహక చర్యల్లో భాగంగా మండల పరిధిలోని కట్టమూరు గ్రామంలో పంచాయతీ, సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో



సోమవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకుడు మేడిది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తమ దైనందిన జీవితంలో యోగా ఆచరణతో దేహ ధారుడ్యంతో పాటు మానసిక ప్రశాంతతను సొంతం చేసుకోవచ్చన్నారు. ప్రతీరోజు 15 నిమిషాల నుంచి ప్రారంభించి దశలవారీగా గంట పాటు యోగాసనాలను అలవరచుకోవాల్సిందిగా సూచించారు. ప్రతీ కుటుంబానికి ప్రతీ వ్యక్తికి యోగాను చేరువ చేసేందుకే యోగాంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు తెలిపారు. భారతీయ వారసత్వ సంపదగా ప్రసిద్ధి గాంచిన యోగాను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారతదేశం అందిస్తున్న గొప్ప వరం యోగా అని, అది ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని అన్నారు. దేశానికి యోగా వారసత్వంగా వస్తోందని, భారతీయ జీవన విధానంలో ఒక భాగంగా మారిందని, యోగా ఒక ప్రాంతానికి, మతానికి సంబంధించినది కాదన్నారు. ఆధునిక కాలంలో మనిషి జీవనం ఉరుకులు, పరుగులుగా ఉందని, తీవ్రమైన ఒత్తిడితో మానసికంగా, ఆరోగ్యంపరంగా ఒడిదుడుకులకు గురవుతున్నారని అన్నారు. దైనందిన జీవనశైలిలో యోగా భాగమైనప్పుడే శారీరకంగా, మానసికంగా ఆనందకరమైన జీవితం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడపా గంగాధర్, దిబ్బడి రాజబాబు, చుండ్రు సత్తిబాబు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైన భాష్యం విద్యార్థులు



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 9:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే షైనింగ్ స్టార్ 2025 అవార్డుకు జగ్గంపేట భాష్యం స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థినిలు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. సోమవారం కాకినాడ టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు మరియు టీటీడీ పాలకవర్గ మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఎంపికైన వారిలో వాసిరెడ్డి హర్షిని, ఒబిన్నీ చంద్రిక, అబ్బిరెడ్డి లలిత నాగలక్ష్మి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 20 వేల రూపాయలు నగదు, మెడల్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జ్ గోవిందరాజు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజపూడిలో అంగన్వాడీ పిలుస్తోంది

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 9:**
జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎం.పూర్ణిమ ఆదేశాల మేరకు రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ ఆధ్వర్యంలో సోమవారం రాజపూడి గ్రామంలో అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి రేఖా బులిరాజు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్స్ అమ్మ ప్రేమను చూపిస్తూ వారికి పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. విద్యాబుద్ధులు, క్రమ శిక్షణ, మంచి అలవాట్లు నేర్పిస్తూ కాన్వెంట్లతో సమానంగా పిల్లల యోగ క్షేమాలు చూస్తున్నారన్నారు. 3నుండి 5సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, డ్వాక్రా సంఘాల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# రైతుకు పెట్టుబడి సాయం అందించాలి

## గుత్తికొండ రామారావు డిమాండ్

**చల్లపల్లి, జూన్ 9 (పెన్ పవర్):**
రైతులు, కౌలురైతులకు ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించాలన్న డిమాండ్తో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు నేతృత్వంలో చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షికి రైతులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, గత ఏడాది పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కూడా సాగు ప్రారంభం కావాల్సిన సమయంలో పెట్టుబడి సౌలభ్యం లేక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు. రైతులపై భారం తగ్గించేందుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రూ.5 లక్షల వరకూ పంట రుణాలు అందించాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం రూ.2 లక్షల వరకూ హామీ లేకుండా కౌలురైతులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కౌలురైతుల సంక్షేమానికి కొత్త చట్టం తీసుకురావాలని ప్రభుత్వం చెప్పి సంవత్సరం కావస్తున్నా ఇప్పటివరకు దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఖరీఫ్ సీజన్కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు సమీక్షించి, సాగు ఖర్చులకు తగినట్లుగా పెంచాలని సూచించారు. ముఖ్యంగా వరి పంటకు క్వింటాకు కేవలం రూ.69 మాత్రమే పెంచడాన్ని ఖండించారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సీ2 ం 50 శాతం లాభంతో రూ.3,135 మద్దతు ధరగా ప్రకటించాలని పేర్కొన్నారు.రాష్ట్రంలో 70శాతం నుండి 80శాతం పంటలను కౌలురైతులే సాగు చేస్తున్నారని, వారికీ 'అన్నదాత సుఖీభవ' పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉన్న ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ విషయంలో ప్రభుత్వం అలసత్వం చూపుతోందని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే మరమ్మత్తులు పూర్తి చేసి వ్యవసాయం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు వేమూరి రత్నగిరి రావు, రైతు నాయకులు నక్కా శ్రీనివాసరావు, పెనుమత్స ప్రభాకర్ రావు, కోడి రాధా, సిద్దా బత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నివారణపై గ్రామస్తులకు అవగాహన


**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 9:**
కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా వివిధ మోసాలు, నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా గ్రామస్తులకు, యువతకు ప్రదర్శన చేసి సైబర్ నేరాలు, ప్రాపర్టీ నేరాలు, శక్తి యాప్, డ్రగ్స్ వద్దు బ్రో, హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ని జన్మలెత్తినా మీ గడప తొక్కను..

**- గిరిబాబు రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చెయ్యడం మంచి పద్ధతి కాదు..**

**- బహిరంగ లేఖ విడుదల చేసిన ముద్రగడ**

**కిర్లంపూడి, పెన్ పవర్ జూన్ 9:**
మీ కుటుంబానికి మా కుటుంబానికి చాలా సంవత్సరాల క్రితమే మనస్పర్ధలు వచ్చాయి.ఒక సంవత్సరం నుండి అన్ని రకాల రాకపోకలు బంద్ అయ్యాయి. అయినా మమ్ములను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని బార్లపూడి క్రాంతి కుటుంబ సభ్యులను మీడియా ముఖంగా ముద్రగడ ప్రశ్నించారు. సోమవారం మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం బహిరంగ లేఖ విడుదల చేయడమే కాకుండా, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ నా చిన్న కొడుకు గిరిబాబుకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. నాకు క్యాన్సర్ వచ్చిందని ఇంట్లో బంధించి చిన్న కొడుకు,వాళ్ళ మామగారు పట్టించుకోవడంలేదని మాట్లాడడం బాధాకరమన్నారు. ఈరోజు వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఉన్నానంటే నూటికి వెయ్యి శాతంనా చిన్న కొడుకే కారణమన్నారు. మా అబ్బాయిని దూరం చేస్తే వారింటికి చేరతానని అనుకుంటున్నారేమో, ఎన్ని జన్మలెత్తిన అ ఇంటికి వెళ్లడం



జరగదని ముద్రగడ అన్నారు.గతంలో నా భార్యకు తీవ్ర అనారోగ్యం వచ్చి హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని 15 రోజులు తర్వాత విశ్రాంతి కోసం మీ ఇంటికి వస్తే, ఇంటి నుండి బయటికి పంపించిన సంగతి మీ ఇరువురు మర్చిపోయారా అని ముద్రగడ ప్రశ్నించారు. నేను ఆరోగ్యంగానే ఉన్నాను. పార్టీ కార్యక్రమాలకు హాజరు అవ్వడమే కాకుండా,నిత్యం నా ఇంటికి వచ్చిన అభిమాన ప్రజలందరితోను కలసి మాట్లాడుతున్నానన్నారు. నన్ను బంధించడం, మానసికంగా హింసించడం ఎవరితరం కాదన్నారు. ప్రభుత్వ జీవోలపై సలహా ఇచ్చామని చెప్పుకుంటున్న మీరు,దమ్ము, ధైర్యం ఉంటే కాపు రిజర్వేషన్ తో పాటు, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయించి మీ డబ్బాలు కొట్టుకోండని హితువు పలికారు. అదే నిజమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ బాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను చూసి జాలి పడుతున్నానన్నారు. ఇకనైనా మీ అపాయింట్మెంట్లు, ఛీప్ పబ్లిసిటీ కోసం దిగజారి బ్రతక వద్దని హితవు పలికారు. నా మనవడు, మనవరాలిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి ఉన్నత స్థితికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సమావేశంలో ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు.

# మేరీ జ్యోత్స్నకు ప్రభుత్వ పురస్కారం



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ ,09**

అంబాజీపేట జయంతి నగర్ కు చెందిన వల్లూరి మేరీ జ్యోత్స్న ను రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురస్కారం వరించింది. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఇంటర్మీడియట్ ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులో 980 మార్కులు పొందారు. అత్యంత సాధారణ కుటుంబానికి చెందిన జ్యోత్స్న చదువుల్లో రాణించడం పట్ల ఆమె తల్లిదండ్రులు ఎంతగానో ఆనందిస్తున్నారు. తండ్రి వల్లూరి లక్ష్మీనారాయణ ఒక సాధారణ శ్రామికుడు. చదువులో రాణిస్తున్న జ్యోత్స్న ను పలువురు స్థానిక నాయకులు గ్రామస్తులు అభినందించారు.

# జగ్గంపేటలో యోగా పై అవగాహన ర్యాలీ

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 9:**

జగ్గంపేటలో సోమవారం జగ్గంపేట పంచాయతీ సెక్రెటరీ జి.శివ ఆధ్వర్యంలో యోగా పై అవగాహన కల్పిస్తూ అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా సామూహిక ర్యాలీని జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. యోగాంధ్ర స్వర్ణాంధ్ర, యోగ భారత్, స్వచ్ఛభారత్ అంటూ నినాదాలతో జగ్గంపేట పంచాయతీ వద్ద నుంచి ఎమ్మెల్యే



కార్యాలయం, శ్రీరాంనగర్, నెహ్రూ కాలనీ, జగ్గంపేట మెయిన్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డి ఎం.భాస్కరరావు, సిడిపిఓ ఎం.పూర్ణిమ, ఏపీఎం ప్రశాంతి, ఏఎన్ఎంలో ఆశ వర్కర్లు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఏపీఈఏపీసెట్ లో స్టేట్ ర్యాంకులతో ఆదిత్య జయకేతనం

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 9 :**

ఏపీఈఏపీసెట్- 2025 ఫలితాలలో ఆదిత్య విద్యార్థులు అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో ఆదిత్య శిక్షణాపటిమను, అధిక్యతను మరొక్కమారు నిర్ద్వంద్వంగా ఋజువుచేసారు.ఏపీఈఏపీసెట్ (ఇంజినీరింగ్) స్టేట్ ఫలితాలలో పి. ఆదిత్య అభిషేక్ 13వ ర్యాంకు,జి. లోషిణి 72 వ ర్యాంకు, వై. శుభ శ్రీవల్లి ఆత్రేయి 91వ ర్యాంకు, బి. జి. శ్రీరామ శశాంక్ 96వ ర్యాంకు, వై. వేదిక 96వ ర్యాంకును సాధించారు, ఇంకా 121, 136, 156, 169, 170, 172, 177, 198...... మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు.ఏపీఈఏపీసెట్ (అగ్రికల్చర్) స్టేట్ ఫలితాలలో చి. వి.సాయి భవ్య హర్షిణీ 31వ ర్యాంకును సాధించారు. ఇంకా 112, 119, 162. మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు. అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి, ఆణత్వ ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో అగ్రగామినని ఋజువు చేసుకొందని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి అన్నారు.కాకినాడ జిల్లా ఏపీఈఏపీసెట్ (ఇంజినీరింగ్) మొదటి 10 ర్యాంకులను 'ఆదిత్య' విద్యార్థులే కైవసం చేసుకోని సరిక్రొత్త రికార్డును సృష్టించారు.విద్యార్థుల స్థాయిని బట్టి ప్రణాళికలు రూపొందించటం వల్లనే ఇలాంటి అద్భుత విజయాలను ఆదిత్య విద్యార్థులు సాధిస్తున్నారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రత్యేకంగా అభినందించారు.ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్. శృతి, డైరక్టర్ ఎన్. సుగుణ, ఐఐటి ప్రిన్సిపాల్ కె. మెయిన, కో-ఆర్డినేటర్ కె. లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్. వి. రాఘవరెడ్డి,ఎస్.పి.గంగిరెడ్డి, పి. సత్యనారాయణ రెడ్డి, ఐబటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను,ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.



## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థ

# బలోపేతానికి కృషి చేస్తుంది

## మంత్రి పి.నారాయణ



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 9 :**

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యారంగా బలోపేతానికి కృషి చేస్తుందని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ పేర్కొన్నారు. సోమవారం కాకినాడ టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ అవార్డులకు సంబంధించిన షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ.. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరంబీ పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ పట్టణం, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన్నరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, పరుపుల సత్యప్రభ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ తదితరులు హాజరై, పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల క్రింద రూ.20 వేలు, మెడల్, ప్రసంశాపత్రాలను అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికలు, వారు అభిరుచులు తెలుపుతూ అచీవ్మెంట్, డ్రీమ్, గ్రాటిట్యూడ్ ఇతర విషయాలతో విద్యార్థులే స్వయంగా రాసి, అందంగా చిత్రించిన సైనింగ్ స్టార్స్ వాల్స్ ను జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు అందరూ పరిశీలించారు.తొలుత ప్రతిభా పురస్కారానికి ఎంపికైన పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు, తల్లిదండ్రులతో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా నేరుగా మాట్లాడారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించడానికి గల కారణాలు, తల్లిదండ్రుల వివరాలు, తమ చదువుకున్న పాఠశాశ, కళాశాలలోని ఉన్న వసతులు, తదుపరి చదువులకు ఎంచుకున్న కోర్సులు వాటి వివరాలు, భవిష్యత్తు ప్రణాళికలను సభలో వివరించారు. కాకినాడ రూరల్ మండలం స్వామి జూనియర్ కళాశాలకు చెందిన దివ్యాంగురాలు విసరపు.హాసినిశ్రీ, సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన చిడత శివలక్ష్మి ని




ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శివలక్ష్మి తదుపరి చదువుల బాధ్యతను ఎమ్మెల్సీ పేరభతుల రాజశేఖరం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యా రంగం బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో బాగానే రాష్ట్రంలో అక్షరాస్యతను మెరుగుపరిచే లక్ష్యంతో విద్యార్థులకు ఇటువంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలోని విద్యార్థులను పోటీ ప్రపంచంలో నిరదొక్కునేలా మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించడం ద్వారా భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ షైనింగ్ స్టార్స్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 4,169 మంది విద్యార్థులు నేడు ప్రతిభా పురస్కారాలను అందుకుంటు న్నారన్నారు. గత 2014-19 మధ్యకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మున్సిపల్ స్కూలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా జాతీయస్థాయిలో జరిగే వివిధ పోటీ పరీక్షల్లో రాష్ట్రం నుంచి విద్యార్థులు అర్హత సాధించే విధంగా ఫౌండేషన్ కోర్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు గట్టి పునాది వేయడం జరిగిందన్నారు. 2019 తదనంతరం వైసిపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ పరీక్షలు సక్రమంగా జరుగు తున్నాయన్నారు. ఉపాధ్యాయుల ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన 117 జీవోను కూడా ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేసినట్లు మంత్రి తెలిపారు. అదేవిధంగా గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అపారమైన పరిపాలనా అనుభవంతో రాష్ట్రం అభివృద్ధి దశగా ముందుకు అడుగులు వేస్తుందని మంత్రి తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని పేదరికం చదువుకు అడ్డు కాదన్నారు. తాను ఒక సాధారణ కుటుంబం నుంచే ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రధాన కారణం పట్టుదల, కృషి ఒక్కటి మాత్రమేనని మంత్రి నారాయణ గుర్తు చేశారు. ఏ పని చేసినా ఒక ప్రణాళిక ప్రకారం పనిచేయడం, పెంచుకున్న రంగంపై పూర్తి అవగాహన ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పురస్కారాలు అందించడం గొప్ప అభినందనీయమన్నారు. షైనింగ్ స్టార్స్-2025 కింద జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు సంబంధించి అన్ని యాజమాన్యాల్లో మండలానికి ఆరుగురు చొప్పున జిల్లా వ్యాప్తంగా 132 మందిని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ, దివ్యాంగుల కేటగిలలో ఆయా గ్రూపులకు చెందిన 36 మంది మొత్తం 168 మందికి ప్రతిభ పురస్కారాలకు అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులోనూ కొనసాగించి ఆయా రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో జేడ్పీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఎస్ఎస్ఏ పీఓ పీ. వేణుగోపాల రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డీఐఈవో ఐ.శారద, డీవైఈవోలు, ఎంఈవోలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ అవార్డులకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక

**కాజులూరు, పెన్ పవర్ జూన్ 9 :**

ఇటీవల పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కాజులూరు మండలానికి చెందిన ఐదుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యారు.ఈ మేరకు వివరాలు తెలియజేస్తూ తణుకువాడ జెడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి విలేకరుల సమావేశంలో



వెల్లడించారు.వారిలో ఎంపికైన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.వాసంశెట్టి చరణ్ దీప్తి తణుకువాడ జెడ్పీ హై స్కూల్ 585 మార్కులు,వాసిరెడ్డి రామలక్ష్మి కాజులూరు హైస్కూల్ 583,కాటాడి దీవెన కోలంక వింగ్స్ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ 579 మందపల్లి సూర్యతేజ శీల జెడ్పీ హైస్కూల్ 559 ,గొల్లపాలెం పెద్దిరెడ్డి రమ్య సాయి పూర్ణపల్లవి - నవోదయ పాఠశాల 559 మార్కులు సాధించారు.ఈ ఐదుగురికి కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి సభలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ చేతుల మీదుగా రూ.20,000 నగదు,ప్రశంసా పత్రం, జ్ఞాపిక లను అందజేశారు.అవార్డు పొందిన విద్యార్థులను శలపాక ఎంపీటీసీ దడాల రమేష్, తణుకువాడ గ్రామ సర్పంచ్ నరాల సుబ్బరాజు,కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు,మండల తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్,ప్రధానో పాధ్యాయులు విష్ణుమూర్తి,వింగ్స్ పాఠశాల కరస్పాండెంట్ దేగల రాంబాబు,నవోదయ కరస్పాం డెంట్,పలువురు ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు హర్షాతిరేకాలతో అభినందించారు.ఈ అవార్డులతో విద్యార్థులలో మరింత నైపుణ్యం పెరిగి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్న ఉత్సాహం పెరుగుతుందనే అభిప్రా యాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.

## మహిళలను అవమానపరిచిన

# భారతీ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

## సుంకర పావని తిరుమల కుమార్ డిమాండ్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 9:**

రాజధాని అమరావతిపై ఆ ప్రాంత మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసి మహిళలను అవమానపరిచేలా ప్రసారం చేసిన సాక్షి మీడియా అధినేత్రి భారతి రెడ్డి మహిళలోకానికి క్షమాపణ చెప్పాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ డిమాండ్ చేశారు.సాక్షి మీడియాలో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన లైవ్ డిబేట్లో జర్నలిస్టు, విశ్లేషకుడు కృష్ణంరాజు రాజధాని అమరావతి ప్రాంత ప్రజలను వేశ్యలుగా సెక్స్ వర్కర్లుగా పేర్కొంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అమరావతిని అక్కడి మహిళలని కించపరుస్తూ జుగుప్సాకరంగా మాట్లాడిన వారు సభ్య సమాజంలో జీవించడానికి అర్హులు కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల్ని అవమానించడం జగన్ సహా వైకాపా నేతల పైశాచిక ఆనందానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. జగన్ ఆయన సతీమణి భారతి రెడ్డి నివాసముంటున్న తాడేపల్లి ప్యాలెస్ రాజధాని పరిధిలో లేదా మరి అటువంటప్పుడు వారిని ఏమి అనాలి? అని నిలదీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన అమరావతి రాజధాని పునర్ నిర్మాణ శంకుస్థాపన జరిగి దేశ ప్రధాని మోడీ సైతం రాజధానిని కొనియాడిన కొన్ని రోజులకే దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అనడం దానిని సమర్థించడం ఎంతవరకు సబబు అని అన్నారు.వైసిపి కి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ఇంకా తమ వైఖరి మార్చుకోకుండా మహిళల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించడం దారుణం అన్నారు. మహిళల గౌరవ భంగం కలిగితే సొంత పార్టీ వారిని సైతం టిడిపి అధిష్టానం క్షమించదని భారతి పై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ పై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసి అతనిపై కేసు పెట్టి అరెస్టు చేసి తన చిత్తశుద్ధిని తెలియజేసిందని ఆమె గుర్తు చేశారు. ప్రజల చీత్కారానికి గురై ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోయిన జగన్ అక్కసుతో ద్వేషంతో తన బ్లూ మీడియాతో విషం కక్కించే ప్రయత్నం చేస్తున్నాడని ఇటువంటి చర్యలు కొనసాగిస్తే ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి అసెంబ్లీలో కూడా ముఖం చూపించలేని పరిస్థితిలోనికి పంపారని ఇక రాష్ట్రం నుండి కూడా సాగనంపుతారని హెచ్చరించారు.తక్షణం సాక్షి ఛానల్ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు లను తక్షణం అరెస్టు చేయ్యాలని సుంకర పావని డిమాండ్ చేశారు.




## జీలుగుమిల్లి విద్యార్థికి అవార్డు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూన్ 9 :**
జీలుగుమిల్లి గ్రామానికి చెందిన కలపర్తి సాయి పవన్ కి జిల్లా స్థాయి షైనింగ్ స్టార్ అవార్డును ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరులో సోమవారం అందజేశారు. జిల్లాలో ప్రతిబిగల విద్యార్థులకు ఈ పురస్కారం ఇచ్చారు. విద్యారంగంలో ప్రతిభ చూపిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. సర్టిఫికెట్ ,మెడల్ ,20 వేలు రూపాయలు నగదు విద్యార్థికి అందజేయడం జరిగింది. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 568 మార్కులతో మండల టాపర్గా నిలిచాడు. గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి ,జెసి ధాత్రి రెడ్డి ,ఎస్పి కె ప్రశాంత్ కిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణ, చింతమనేని ప్రభాకర్, జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ ,డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కు కృషి చేయాలి




**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 09**
పుల్లేటికుర్రు గ్రామ టిడిపి సమావేశం సోమవారం జరిపింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాపి గన్నవరం నియోజవర్గం కో కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. పుల్లేటికుర్రు గ్రామ కమిటి ఎన్నిక జరిగింది. టిడిపి గ్రామకమిటిఅధ్యక్షులుగా పబ్బినేడి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా దొమ్మేటి సురేష్కుమార్, ఉపాధ్యక్షులుగా కాసానాగమల్లేశ్వరరావు ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. మరో ఏడుగురినికమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి బూత్ కన్వీనర్స్. బూత్ఇంచార్జ్ లు. కార్యకర్తలు అభిమానులునాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రిటైర్ హెడ్ మాస్టర్, జాతీయ అవార్డు గ్రహీతకత్తుల ఆనందరావు పార్టీలో చేరారు. మాస్టర్ ను నాయకులు కార్యకర్తలు ఆనందరావును పార్టీలోకి ఆహ్వానించారు.

## షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న ధీరజ్




**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 09**
ఆలమూరుకు చెందిన జిల్లెళ్ళ ధీరజ్ షైనింగ్ స్టార్ పురస్కారం అందుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ఈ ఏడాది షైనింగ్ స్టార్ అవార్డులు ప్రదానం చేసింది. ఆలమూరు శ్రీ సిద్ధార్థ స్కూల్లో విద్యనభ్యసించిన ధీరజ్ 570 మార్కులు సాధించి, పురస్కారానికి ఎంపికయ్యాడు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా తల్లిదండ్రులు జిల్లెళ్ల సురేష్ కుమార్, కోమలి దంపతుల సమక్షంలో ధీరజ్ పురస్కారం అందుకున్నాడు. రూ.20వేల నగదు, ప్రశంసా పత్రంతో పాటు మెడల్ ను కలెక్టర్ మహేష్ కుమార్ ధీరజ్ కు అందజేశారు. షైనింగ్ స్టార్ పురస్కారం అందుకున్న ధీరజ్ ను పలువురు అభినందించారు.

## రైటర్ ఎన్ వి రమణ సేవలు ప్రశంసనీయం




**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 9:**
కిర్లంపూడి పోలీస్ స్టేషన్ రైటర్ నాగళ్ళ వెంకటరమణ సేవలు ప్రశంసనీయమని పలువురు ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు.ఎన్ వి రమణ సుమారు ఆరు సంవత్సరాల పాటు కిర్లంపూడి పోలీస్ స్టేషన్ రైటర్ గా పనిచేసి కోరింగ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళు న్న సందర్భంగా ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రమణ కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ క్రైమ్ సమాచారం విషయంలో ఎప్పుడు ఫోను చేసినా తక్షణమే సమాచారం అందించడంలో ఎంతో సహకరించే వారన్నారు. ఆయన ఎక్కడ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించినా సంతోషంగా ఉండాలని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఈ కిర్లంపూడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట సాయిబాబు, బోండా కృష్ణ, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉడతా అప్పారావు, గౌరవ సలహాదారు మొల్లేటి సాంబశివ,ఉప కోశాధికారి చెప్పుల రాంబాబు, సీనియర్ పాత్రికేయులు శరకణం కృష్ణ, యనమల జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో
# చంద్రబాబు ప్రభుత్వం విఫలం

### ప్రైవేటు వ్యక్తి చేసిన ఆరోపణలను సాక్షి ఛానల్ కు ఆపాదించడం విడ్డూరం
### వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మల మడక

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 9 :**
ఏడాదిలో సగటున రెండు రోజులకు ఒక అత్యాచారం చొప్పున 188 అత్యాచారాలు, 15 మానభంగాలు చేసిన అనంతరం హత్యలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు చూస్తుందని ఏడాది పాలన చంబల్ లోయ దురాగతాలను తలపిస్తుందని వైసి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. మహిళలపై ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా చంద్రబాబు ప్రభుత్వం చోద్యం చూస్తుందని పోలీస్ యంత్రాంగం రెడ్ బుక్ సేవలోనే తరిస్తున్నదని ఆమె విమర్శించారు. ఈ సంఘటనల నుండి ప్రజలను తప్పుద్రోవ పట్టించేందుకే ఎవరో ప్రైవేటు వ్యక్తి అమరావతిని గూర్చి చేసిన వ్యాఖ్యలను సాక్షి ఛానల్ కు ఆపాదించి జగన్మోహన్ రెడ్డిని భారతిని టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించి ప్రజల దృష్టిని మరల్చడానికి చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆమె విమర్శించారు.రామగిరి లో 9వ తరగతి బాలికపై 14 మంది ఆరు నెలల పాటు అత్యాచారం చేసినప్పుడు ,సాక్షాత్తు శ్రీవారి దివ్య క్షేత్రం తిరుపతి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురం, మంత్రి లోకేష్ నియోజకవర్గం మంగళగిరి, హెూంమంత్రి అనిత నియోజకవర్గం పాయకరావుపేట ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా మహిళలు బాలికలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అయ్యాయని వీటిపై పెదవి విప్పని కూటమి నాయకులు మహిళా నాయకురాల్లు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఛానల్ లో ఛానల్ కు సంబంధం లేని ఒక ప్రైవేటు వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై అనవసర రాద్ధాంతం చేస్తూ తమ ఉనికిని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్



రెడ్డిని ఆయన భార్య వై. ఎస్ భారతిని యాంకర్ కొమ్మినేని ని లక్ష్యంగా చేసుకొని రాష్ట్రంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఆమె విమర్శించారు. టిడిపిలో గొప్ప నాయకులుగా చెప్పుకునే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ "ఆడది కనిపిస్తే ముద్దయినా పెట్టాలి కడుపు అన్నా చేయాలి "అని దివంగత కోడెల "కారు షెడ్డులో ఉండాలి ఆడవాళ్లు ఇంట్లో ఉండాలి" అని వ్యాఖ్యలు చేసి మహిళల పట్ల వారికున్న వైఖరిని చిన్నచూపును తెలియజేశారని అన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఒక మహిళ ఎంఆర్ఓ ను జుట్టు పట్టుకుని ఈడ్చి దాడి చేసినా చంద్రబాబు పట్టించుకోకపోగా బాధితురాలిని తప్పు పట్టడం గతంలో చూసామని అన్నారు.సాక్షాత్తు సీఎం తనయుడు నారా లోకేష్ విదేశాల్లో మహిళలతో అసభ్యంగా వ్యవహరించిన వీడియోలు ఫోటోలు గతంలోనే వెలుగులోకి వచ్చి సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయని ఆమె గుర్తు చేశారు.

అదేవిధంగా జగన్ తన కుమార్తెను చూసేందుకు లండన్ వెళ్ళినప్పుడు నారా లోకేష్ ఆయనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు లండన్ మహిళలను అగౌరవపరిచే విధంగా లేవా? అనే ప్రశ్నించారు .రాష్ట్రం అంతటా మహిళలపై అత్యాచారాలు హత్యలు బాలికలపై రేపులు జరుగుతుండగా వాటిని పట్టించుకోని ప్రభుత్వం ఎవరో చేసిన వ్యాఖ్యలను వైసీపీ పార్టీకి ఆపాదించే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్య పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆమె విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డి పాలనలో దిశ చట్టం ద్వారా బాలికల ఫోన్లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేసి బాధిత మహిళలు బాలికలు ఆపదలో ఉంటే తక్షణం పోలీసులు స్పందించి వారిని రక్షించిన సంఘటనలు గత ప్రభుత్వంలో అనేకం చూసామని అటువంటి రక్షణ చట్టాలు గాని మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశం కానీ కూటమి ప్రభుత్వ పాలనలో లోపించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించలేని మహిళలకు బాలికలకు చిన్నారులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా రక్షించగలుగుతుందని ఆమె ప్రశ్నించారు.

## ఒంటితాడి గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమం

### "యోగా చేద్దాం... ఆరోగ్యంగా ఉందాం" నినాదంతో విద్యార్థుల ర్యాలీ



**కాజులూరు, పెన్ పవర్,జూన్ 9 :**
కాజులూరు మండల పరిధిలోని ఒంటితాడి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తో పాటు,పంచాయతీ సిబ్బంది నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా పంచాయితీ ప్రాంగణంలోనే యోగ శిక్షణ శిబిరం నిర్వహించగా, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రంతో "యోగా చేద్దాం... ఆరోగ్యంగా ఉందాం" అనే నినాదాలతో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగాసనాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.సర్పంచ్ బ్రహ్మాజీ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ నిత్యం కనీసం కొంతసేపు



యోగాసనాలు చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. గ్రామస్థులంతా యోగా పట్ల ఆసక్తి చూపిస్తుండటం హర్షణీయం" అని అన్నారు. గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి ఆరోగ్యపరమైన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.

## విద్యార్థిని చదువుకు రూ.10 వేలు ఆర్థిక సహాయం



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 09:**
ఆలమూరు మండలం చెముడులంక ఎస్టిఎస్ఎన్ఎం జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి,తాడేపల్లిగూడెంలో వ్యాపారస్తుడు దూలం శ్రీనివాసు ఓ అమ్మాయి చదువుకు రూ.10 ఆర్థిక సహాయం చేసారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ఆ అమ్మాయి పుస్తకాలు కొనుగోలుకు అందించారు. పదో తరగతిలో 220 మంది విద్యార్థులు గాను బడుగువానిలంక గ్రామానికి చెందిన రమాదేవి 564 మార్కులతో స్కూల్ మొత్తానికి రెండో స్థానంలో నిలిచింది. అయితే ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆపేసే పరిస్థితి. తండ్రి చిన్నప్పుడే మృతి చెందడం, తల్లి కూలి పనికి వెళ్లడంతో పై చదువులు చదువుకునే అవకాశం లేదు. అయినప్పటికీ ఆ అమ్మాయి చదువుపై ఉన్న ఆసక్తితో పాలిటెక్నిక్ కు దరఖాస్తు చేయగా సూరంపాలెం ఆదిత్య కళాశాలలో డిప్లమో కంప్యూటర్ ఇంజనీరింగ్ ఉచిత సీటు లభించింది. అయితే కాలేజీ బస్సు కు రూ. 27 వేలు, పుస్తకాలు, యూనిఫామ్స్ కి రూ.25 వేలు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేదు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తన పుట్టినరోజు సందర్భంగా ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పాలూరు గోవిందరావు,దూలం తేజ, బండారు చిన్న చేతుల మీదుగా ఈ సహాయం అందించారు.

## కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం

### రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు...
### వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 9**
సాక్షి ఛానల్ ప్రతినిధి, సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. సాక్షి లైవ్ ప్రోగ్రాంలో కొమ్మినేని శ్రీనివాస్ లైవ్ ప్రోగ్రాం నిర్వహిస్తుండగా లైవ్ ప్రోగ్రాం లో పాల్గొన్న కృష్ణరాజు వాడిన భాషను వెంటనే కొమ్మినేని శ్రీనివాస్ ఇటువంటి వ్యాఖ్యలు చేయకూడదని తక్షణమే క్షమాపణ చెప్పడం జరిగిందన్నారు. మరుసటి రోజు కూడా క్షమాపణ చెప్పినప్పటికీ కూటమి ప్రభుత్వం కొమ్మినేని శ్రీనివాస్ పై కక్ష సాధింపు చర్య చేపట్టి, కృష్ణంరాజు వాడిన భాషను ఆధారంగా తీసుకుని దానిని మరింత జటిలం చేసి అన్న పదానికి అనేక విపరీత అర్థాలను, పర్యాయపదాలను మరో అర్థంలో వక్రీకరించిందన్నారు.సాక్షి ఛానల్ ను, సాక్షి యాజమాన్యాన్ని, లైవ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న కొమ్మినేని శ్రీనివాసును బాధ్యులను చేస్తూ కొమ్మినేని పై క్రిమినల్ కేస్ నమోదు చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగంతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక మీడియాకు స్వేచ్ఛ లేదన్నారు. ప్రశ్నించే జర్నలిస్టులపై అక్రమంగా దాడులు, కేసులు నమోదు చేసి పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారన్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఉన్న హక్కులను కాలరాయడం మంచిది కాదన్నారు.

# అనకాపల్లిలో ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు





**అనకాపల్లి, పెనపవర్, జూన్ 9:**పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ %�d% జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాల్లో షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డులను విద్యార్థులకు అందజేశారు. ప్రతిభ ఉన్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అవార్డులు ప్రదానం చేయడం చాలా సంతోషం కలిగించింది. విద్యార్థుల విజయం వెనుక అహర్నిశలు కష్టపడుతున్న తల్లిదండ్రులను అభినందించారు. ప్రతి విద్యార్థి చదువును పెట్టుబడిగా భావించి బంగారు భవిష్యత్తు కోసం కష్టపడాలి. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సీఎం రమేశ్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలు రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ %�d% అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, ఉమ్మడి విశాఖజిల్లా డీసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, జిల్లా %ూూా ూాజ% జయప్రకాశ్ మరియు జిల్లా అధికార యంత్రాంగంతో పాటు ఇతర కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువ కథానాయకుడు అక్కినేని అఖిల్ రిసెప్షన్ కు కుటుంబ సమేతంగా హాజరైన అనకాపల్లి ఎం.పీ



**అనకాపల్లి, పెనపవర్, జూన్ 9:**హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ప్రముఖ సినీ నటుడు శ్రీ అక్కినేని నాగార్జున కుమారుడు యువ కథానాయకుడు అక్కినేని అఖిల్, జైనాబ్‌ల వివాహ రిసెప్షన్ కు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదిక:

- 25 ఫిర్యాదులు స్వీకరణ -సత్వర పరిష్కారం కోసం ఆదేశాలులి





**అనకాపల్లి, పెన్ పవర్,జూన్ 9:** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదికలో మొత్తం 25 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, మోసపూరిత చర్యలు వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి.
ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన రావు స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను ఆత్మీయంగా విన్న ఆయన, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ జరపాలని, చట్టబద్ధ పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.
"ప్రతి ఒక్క ఫిర్యాదిని న్యాయబద్ధంగా పరిశీలించి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడానికి పోలీసు విభాగం కట్టుబడి ఉందిని. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాంని," అదనపు ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఐ డి.వెంకన్న, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం అవగాహన ర్యాలీ



**పద్మనాభం పెన్ పవర్ జూన్ 9 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో భీమున్నిపట్టణం గవర్నమెంట్ హై స్కూల్ లో తల్లిదండ్రులకు మరియు పిల్లలకు పర్యావరణం మీద అవగాహన కల్పించి, పర్యావరణం కోసం ర్యాలీ చేసి, పిల్లలు పర్యావరణం కోసం చార్ట్ పైన బొమ్మలు వెయ్యడం జరిగింది. ఈ పర్యావరణం మీద పిల్లలు చార్ట్ పై బొమ్మలు వేసిన వాళ్లందరికీ మరియు ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులు ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులకు కూడా పార్టిసిపేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఇందుకుగా ను ముఖ్య అతిథులుగా, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రామ ప్రసాద్,భీమున్ని పట్టణం కార్పొరేటర్ గంటా. నూకరాజు, గవర్న మెంట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమణ , జూనియర్ కాలేజ్ తెలుగు లెక్చలేరు రాం బాబు, మహిళా మండలి ఆర్పి నారాయణ మ్మ, స్కూల్ సెక్రటరీ లీల, కమ్యూనిటీ యూత్ లీడ ర్ అప్పన్న మ్యాజిక్ బస్ ట్రైనింగ్ కమ్ మోనిట రింగ్ ఆఫీసర్ దూడ.రమేష్ మ్యాజిక్ బస్సు యూత్ మెంట్స్ కే శారద, టి రమ్య, దుర్గ, రవణమ్మ, సాయి కుమారి పాల్గొనడం జరిగింది.

# యోగా జీవితంలో భాగం కావాలి

- ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి




**గుమ్మలక్ష్మీపురం జూన్. 9 పపెన్ పవర్.**గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎంపీడీవో సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి ఎల్విన్ పేట జంక్షన్ వరకు సోమవారం నాడు యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక. మరియు ఆరోగ్యవంతులుగా జీవించాలంటే దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, సాల్మన్ రాజు ఎమ్మార్వో, శేఖర్. పంచాయతీ, సచివాలయ, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12 వ వార్డులో యోగాంధ్రపై అవగాహన ర్యాలీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 9:** ఈ నెల 21వ తారీఖున విశాఖపట్నం బీచ్ రోడ్ లో నిర్వహించే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమానికి మద్దతుగా 12 వ వార్డు లో గల సచివాలయాల పరిధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉండడమే కాకుండా అనేక వ్యాధులు దూరమౌతాయని. యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో దినచర్య కావాలని,యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరు యోగ యోగ నేర్చుకోవాలని ర్యాలీ ద్వారా అందరికి తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు వార్డు అధ్యక్షులు గాడి సత్యం,జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.వార్డు జనసేన అధ్యక్షులు పొట్టి అప్పారావు కూటమి నాయకులు రాగుల తిమోతి, గోపల్లి రామకృష్ణ, పందిరి నర్సింగ్, రాపర్తి గణపతి,ధనాలఈశ్వరరావు,పైడి మల్లేశ్వరరావు,అరటికట్ల రాజు,బాల,బండారుశంకరరావు, రావి శ్రీనివాసరావు, కాంతారావు.అప్పారావు.నాగరాజు, కమ్యూనిటీ హెల్త్ విజిటర్స్ జగదీశ్వరి.ఆర్పీలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్య

- 3 పేజి తరువాయి



పెహల్గావ్ మారణాకాండకు సమాధానంగా ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రధాని ముష్కరులకు సరైన గుణపాఠం చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో మురళీనాయక్ ను కోల్పోయాం. ఆయన తల్లిదండ్రులకు ఒకేఒక బిడ్డ. ఏదైనా జరిగితే భారత్ నా వెనుక నిలుస్తుందని చెప్పిన ధీరోదాత్తుడు మురళీనాయక్. అటువంటి జవాన్లు బార్డర్ లో మనకోసం నిలబడుతున్నారు వారికి అండగా మనం నిలబడాలి. ప్రధాని ఏ పిలుపునిచ్చినా దేశభక్తిని చాటాలి, ఇప్పటివరకు 25ఉగ్రదాడులు జరగ్గా, తొలిసారి మోడీజీ నేతృత్వంలో సరైన గుణపాఠం చెప్పాం, వందే మాతరం అంటూ లోకేష్ విద్యార్థులతో కలసి నినదించారు.

డ్రీమ్ వాల్ పై విద్యార్థుల జీవిత లక్ష్యాలు

ఈ సందర్భంగా డ్రీమ్ వాల్, యాంబిషన్ వాల్, గ్రాటిట్యూడ్ వాల్ పై విద్యార్థినీ, విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తీకరించారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయి దేశానికి సేవచేస్తానని భీమిని ఏపి మోడల్ స్కూలు విద్యార్థిని జి.జితు, ఐఎఎస్ అధికారిని అవుతానని జి.జగదీష్, టీచర్ నై ఉత్తమ పౌరులను తయారుచేస్తానని భీమిని కెజిబివి జూనియర్ కాలేజి విద్యార్థిని సిహెచ్ ప్రియాంక, ఇంజనీరింగ్ చదివి దేశాభివృద్ధిలో కీలకమైన రోడ్లు వేస్తానని బోదెల జ్యోత్స్న తమ జీవిత లక్ష్యాలను వాల్ పై రాశారు. డాక్టర్ అయి పేదలకు సేవచేస్తానని నిడగల్లు జడ్ పిహెచ్ ఎస్ స్కూలుకు చెందిన ఆర్.ప్రజ్ఞ, ఎఐ ఇంజనీర్ అవుతానని పాలకొండ తమ్మినాయుడు స్కూలుకు చెందిన వావిళ్లపల్లి గాయత్రి, సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చదివి చాట్ జిపిటి వంటి నవీన ఆవిష్కరణలు చేస్తానని పాలకొండ సత్యసాయి జూనియర్ కళాశాలకు చెందిన కొమరపు గుణశ్రీ తెలియజేశారు. తల్లిదండ్రులను బాగా చూసుకుంటా గ్రాటిట్యూ డ్ వాల్ పై పలువురు విద్యార్థులు తమ ఉన్నతికి కారకులైన వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. తాను పిహెచ్ డి చేసి పేరెంట్స్ ను బాగా చూసుకుంటానని కోటిపాం జడ్ పిహెచ్ ఎస్ కు చెందిన కె.లోకేష్ తెలుపగా, పాలకొండకు చెందిన ప్రహర్షిణి మంత్రి లోకేష్, కళాశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపగా, తమపై ప్రత్యేకశ్రద్ధ వహించి, ప్రోత్సహిస్తున్న చంద్రబాబు, లోకేష్ లకు రుణపడి ఉంటానని పాలకొండ సత్యసాయి కాలేజికి చెందిన కొమరపు గుణశ్రీ గ్రాటిట్యూడ్ వాల్ పై రాశారు. వాల్స్ పై విద్యార్థులు రాసిన మనోభావాలను ఆసక్తిగా చదివిన లోకేష్... విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికాశుక్లా, కళాశాల విద్య డైరక్టర్ నారాయణ భరత్ గుప్త, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ ప్రజా గాయకుడు గద్దరన్న ను కలిసిన డా.తెడబారికి సురేష్.



**హుకుంపేట** పెన్ పవర్ మే 9 హైదరాబాద్ లోని నల్గొండ ప్రజా గాయకుడు గద్దరన్నను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించిన వైయస్ఆర్‌సీపీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా మాజీ అధ్యక్షులు, డా.వైయస్ఆర్ టీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.తెడబారికి సురేష్ కుమార్. గద్దరన్నతో కాసేపు ముచ్చటించ్చారు, ఆయనను మనస్ఫూర్తిగా ప్రేమించి ప్రజా ఉద్యమాలకు సంబంధించిన పాటల గురించి మాట్లాడుకున్నారు..

## చెట్టు కూలి విరిగిపడ్డ విద్యుత్ స్తంభం





**డుంబ్రిగూడ, పెన్ పవర్, జూన్ 9:**-మండల కేంద్రంలో గల పై వీధి కాలేజీకి వెళ్లే రహదారి యందు హఠాత్తుగా నీలగిరి చెట్టు విరిగిపడి విద్యుత్ తీగల పైన పడటంతో విద్యుత్ స్తంభం విరిగి ఆటో పైన పడడం తో ఆటో మొత్తం నుజ్జు నుజ్జు అయింది.ఆ సమయంలో చుట్టుపక్కల జన సంచారం లేనందున పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు. అలాగే ఆటో బాధితుడు కి నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ప్రమాదం వలన కొన్ని గంటలు విద్యుత్ కి అంతరాయం కలిగింది. స్థానికుల సమాచారం మేరకు విద్యుత్ శాఖ అధికారులు ప్రమాదం జరిగిన ప్రదేశంకు హుటా హుటిన చేరుకొని రిపేరు చేశారు.

## మత్స్యకారులు" పుస్తకం ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి.

- సముద్రంలో కెరటాలాంటివి జాలర్ల జీవితాలు.
- పిక్కి కోదండరావు మహాకావ్యాన్ని అందించారు.



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూన్ 9 :**సముద్రంలో ఉప్పొంగే కెరటాలు మాదిరి తమ మత్స్యకారులు జీవితాలు ఆటుపోటులను ఎదుర్కొంటారని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమా ర్ అన్నారు. పిక్కి కోదండ రావు రచించిన పుస్త కాన్ని ఆసీలమెట్ట కార్యాలయంలో సోమవారం ఉదయం వాసుపల్లి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల గురించి ఎంతో క్లుప్తంగా రాసిన కోదండరావుకు, పశ్చిమగోదావరి జిల్లా తణుకు అంబేద్కర్ సాహిత్య అకాడమీ మురాల నవీన్ కుమార్ లకు అభినందనలు తెలియజేశారు. పుట్టుక- వికాసం -అభివృద్ధి అంశాలపై వారు పడుతున్న ఆవేదన, జీవనశైలి పై పుస్తక రూపం లో విడుదల చేయడంఅభినందనీయమన్నారు.
మత్స్యకారుల కష్టాన్ని, అనుభవించే ఆనంద క్షణాలను కూడా అక్షర రూపంలో చూపించార న్నారు. ఈ గ్రంథం ఒక కులం చరిత్రను ఎత్తిచూ పడం కాదన్నారు. వారి కన్నీటి గాథల్ని మనకె న్నడు మరిచిపోలేని విధంగా మహా కావ్యాన్ని అందించారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపా రు.ఈ మత్స్యకారులంటే కేవలం సముద్రంలో వేటకు మాత్రమే పరిమితం కాకుండా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వారిలో వారు కూడా ప్రముఖ పాత్ర వహించారన్నారు.మత్స్యకారుల పిల్లలు భవిష్యత్తు మెరుగుపడాలని,వారు బా గా ఉన్నత చదువులు అభ్యసించి, వారికివా రే మత్స్యకారుల తలరాతలు మార్చుకునే విధం గా ఎదగాలన్నారు.
ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టు లో మీడియాపై ప్రభాకర్ రావు అనుచరుల దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ఐపిఎస్ ప్రభాకర్ రావు బౌన్సర్లు శంషాబాద్ ఎయిర్పోర్టులో మీడియాపై దాడికి పాల్పడ్డారు. ప్రభాకర్ రావు ఎయిర్పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో 50 మంది తన అనుచరులు వచ్చారు. 15 మంది బౌన్సర్లను పెట్టుకొని మీడియా వారిపై దాడికి పాల్పడ్డారు. ఇమిగ్రేషన్ కార్యాలయంలోనే మూడు గంటలపాటు ప్రభాకర్ రావు వివరాలు అధికారులు తీసుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుండి బయటికి వచ్చే సమయంలో ప్రభాకర్ రావును మాట్లాడించే ప్రయత్నం మీడియా చేసింది. అదే సమయంలో ప్రభాకర్ రావు వెంట ఉన్న బౌన్సర్లు మీడియా ప్రతినిధులను నెట్టివేసి దాడికి పాల్పడ్డారు..

## గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ హిస్టారికల్ ఎపిక్ NBK111 అనౌన్స్‌మెంట్

**హైదరాబాద్ పెన్ పవర్:** గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్నారు. ఆయన పుట్టినరోజు (జూన్ 10) పురస్కరించుకొని బాలకృష్ణ 111వ చిత్రం అధికారికంగా ప్రకటించారు. %చీదీఖ%111 చిత్రానికి బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తారు. భారీ బ్లాక్ బస్టర్ హిట్ వీరసింహారెడ్డి తర్వాత ఇది వారి సెకెండ్ కొలాబరేషన్. ప్రస్తుతం 'పెద్ది' వంటి పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్న వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో ఈ కొత్త ప్రాజెక్ట్‌ను మ్యాసీవ్ స్కేల్ లో నిర్మించనున్నారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ఉగ్ర సింహం ఫెరోషియస్ ఇమేజ్ వుంది. దాని ముఖంలో సగం లోహ కవచం, మిగిలిన సగం వైల్డ్ గా కనిపిస్తోంది. ఈ అద్భుతమైన ఇమేజ్ బాలకృష్ణ ఈ చిత్రంలో పోషించబోయే ఇంటెన్స్ పవర్ ఫుల్ క్యారెక్టర్ ని ప్రజెంట్ చేస్తోంది. మాస్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లతో అదరగొట్టే దర్శకుడు గోపీచంద్ మలినేని తొలిసారిగా హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ లోకి అడుగుపెట్టనున్నారు. బాలకృష్ణ కోసం ఆయన ఇంతకు ముందు చూడని అవతార్‌ను రూపొందిస్తున్నారు. ఇది గ్రాండియర్, హిస్టరీ, హై-ఆక్టేన్ యాక్షన్‌ను బ్లెండ్ చేసే ఒక ఎపిక్ స్టొరీ. పవర్ ఫుల్ అండ్ యూనిక్ గా వుండబోతున్న ఈ స్క్రిప్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. మిగిలిన తారాగణం, సాంకేతిక సిబ్బందిని మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

తారాగణం: నందమూరి బాలకృష్ణ

## చైనాలో అందగాళ్లకు డిమాండ్ కౌగలించుకుటంటే ఐదు నిమషాలకు రూ. 600

**హైదరాబాద్ పెన్ పవర్:** చైనాలో కొంత మంది యవతులు ఇప్పుడు ఆప్యాయంగా హగ్ చేసుకున్న వారికి డబ్బులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి, భావోద్వేగాలను కంట్రోల్చేసుకోవడానికి మృదువైన స్వభావం ఉన్న పురుషులు నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం రూ. 600 చెల్లిస్తున్నారు. మృదువైన స్వభావం ఉన్న పురుషులను మాన్ మమ్స్ అని పిలుస్తున్నారు. చైనాలో యువతులు "మాన్ మమ్స్" అని పిలిచే పురుషుల నుండి ఐదు నిమిషాల కౌగిలింతల కోసం సుమారు 50 యువాన్ లు చెల్లించడానికి సిద్ధపడుతున్నరు. యాభై యువాన్లు మన దేశంలో ఆరు వందలతో సమానం. ఈ "మాన్ మమ్స్" అనే పదం గతంలో జిమ్‌లో కసరత్తు చేసే బలిష్టమైన పురుషులకు వాడేవారు. ఇప్పుడు సౌమ్యత , ఓపిక వంటి సాంప్రదాయ స్త్రీ లక్షణాలతో బలాన్ని మిళితం చేసే పురుషులను ఉద్దేశించి ఉపయోగిస్తున్నారు. ఈ కౌగిలింతలు చాట్ యాప్‌ల ద్వారా ఏర్పాటు చేసే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సాధారణంగా మాల్స్ లేదా సబ్‌వే స్టేషన్‌ల వంటి బహిరంగ ప్రదేశాలలో ఈ కౌగిలింతలు ఉంటాయి. ఒత్తిడితో కూడిన సమయాల్లో భావోద్వేగ ఉపశమనం అందిస్తున్నాయని చైనా మహిళల చెబుతున్నారు. ఒత్తిడితో ఉన్న ఒక విద్యార్థిని తన థీసిస్ ఒత్తిడిని తట్టుకోవడానికి ఫిట్‌గా ఉన్న "మాన్ మమ్" నుండి కౌగిలింత కోసం చెల్లించాలని ఆన్‌లైన్‌లో పోస్ట్ చేసింది. "సెకండరీ స్కూల్‌లో ఒకసారి కౌగిలించుకున్నప్పుడు సురక్షితంగా భావించాను. మనం సబ్‌వే స్టేషన్‌లో ఐదు నిమిషాలు కౌగిలించుకోవచ్చు." అని పోస్ట్ చేసింది. పోస్ట్ వైరల్ అయింది. అప్పటి నుంచి ఈ ట్రెండ్ ప్రారంభమయింది. . మహిళలు మర్యాద, ఓపిక, శారీరక రూపం, ఆకర్షణ ఆధారంగా "మాన్ మమ్స్"ను ఎంచుకుంటారు, సాధారణంగా ప్రైవేట్ చాట్‌ల ద్వారా మాట్లాడిన తర్వాత భేటీ అవుతారు. ఈ ట్రెండ్ ప్రధానంగా చైనా ప్రధాన నగరాల్లో కనిపిస్తోంది. కొందరు ఎత్తు, అథ్లెటిక్ శరీరం కలిగిన మహిళలను కూడా ఈ సేవల కోసం పరిగణనలోకి తీసుకుంటారని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ పత్రిక తెలిపింది. ఎలాంటి అసభ్యత లేకుండా.. కేవలం ఆప్యాయంగా,ప్రేమగా కౌగలించుకోవాలనుకునేవారికే.. ఈ సర్వీస్ సంతృప్తికరంగా ఉంటుందని చెబుతున్నారు.

# రైతులకు 4 శాతం వడ్డీకే రూ. 3 లక్షల రుణం!

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలోని రైతులకు మోడీ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతోంది. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రకరకాల స్కీమ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. మోడీ సర్కార్ ముందుగా రైతులకు ప్రాముఖ్యతను ఇస్తుంది. ఈ నేపథ్యంలో దేశంలో లక్షలాది మంది రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామ్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యాన్ని పొందుతున్నారని అన్నారు. దీనికి సంబంధించి వివరాలను ఎక్స్ వేదిక పోస్టు చేశారు. రైతులకు అందించే ఈ రుణాలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి వ్యవసాయ అవసరాలను తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం రైతులకు బలమైన ఆర్థిక సహాయంగా మారిందని, ఇప్పటివరకు 465 లక్షల దరఖాస్తులు ఆమోదించినట్లు చెప్పారు. వీటి పరిమితి రూ.5.7 లక్షల కోట్లకు చేరుకుందని ఆమె అన్నారు. క్రెడిట్ కార్డుల ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయి. కెసిసి ద్వారా, వ్యవసాయ కార్యకలాపాలకు వారి ఆర్థిక అవసరాలను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం రైతులకు రుణ రూపంలో రూ.5 లక్షల వరకు సహాయం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కార్యాలయం నుండి విడుదల చేసిన పోస్ట్‌లో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) ఇప్పుడు దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక జీవనాధారంగా మారిందని ఆర్థిక మంత్రి అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి ముఖ్యమైన వస్తువులను కొనుగోలు చేయడంలో, పంట ఉత్పత్తికి సంబంధించిన నగదు అవసరాలను తీర్చడంలో కెసిసి పథకం రైతులకు గొప్ప సౌలభ్యాన్ని అందించిందని ఆమె అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా స్వల్పకాలిక పంట రుణాలు ఇప్పుడు సులభతరం అయ్యాయని ఆమె అన్నారు.రైతు సకాలంలో చెల్లిస్తే, రూ.3 లక్షల వరకు రుణంపై 4 శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. దీనితో పాటు, రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించినందుకు 3 శాతం అదనపు సత్వర చెల్లింపు ప్రోత్సాహకం కూడా అందిస్తుంది. దీని కారణంగా రైతులు ప్రతి లక్ష రూపాయలపై ప్రతి సంవత్సరం దాదాపు రూ.9,000 వడ్డీని ఆదా చేయవచ్చు.ఇదిలా ఉండగా, ప్రభుత్వం ఇప్పుడు ఈ సబ్సిడీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచింది. దీని వలన రైతులకు మాత్రమే కాకుండా మత్స్యకారులు, పాడి రైతులకు కూడా ప్రయోజనం చేకూరింది. ఇప్పటివరకు 7.7 కోట్లకు పైగా రైతులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు కేంద్రం తెలిపింది.2013లో వ్యవసాయ బడ్జెట్ కేవలం రూ.21,500 కోట్లు మాత్రమేనని, 2024 నాటికి దానిని రూ.1.22 లక్షల కోట్లకు పెంచామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

## ఏళ్ల వయస్సులో ఒక్కటైన జంట

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇదో వింత ప్రేమ కహానీ.. 70 ఏళ్లుగా సహజీవనం చేస్తున్న జంటకు ఎట్టకేలకు ఊరంతా కలిసి పెళ్లి చేశారు. ఘనంగా ఊరేగింపు, బరాత్ జరిపి 90 ఏళ్ల వధువుకు 95 ఏళ్ల వరుడికి పెళ్లి తంతు నిర్వహించారు. ఈ విచిత్ర ఘటన రాజస్థాన్‌లోని దుంగార్పూర్ జిల్లా గలందర్ గ్రామంలో చోటు చేసుకుంది. వీరి వివాహ వేడుకల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకెళ్తే..రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్ జిల్లా గలందర్ అనే గిరిజన గ్రామంలో గత 70 ఏళ్లుగా సహజీవనం చేస్తున్న వృద్ధ దంపతులకు ఎట్టకేలకు ఇప్పుడు పెళ్లి జరిగింది. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, మనవలు ఉన్నారు. వీరందరి సమక్షంలో జీవాలి దేవి (90) మెడలో రమాభాయ్ అంగారి (95) మూడు ముళ్లు వేసి ముసిముసిగా నవ్వుతూ సిగ్గులొలకబోశారు. అధికారికంగా వివాహం జరగనప్పటికీ ఈ జంట ఆరుగురు సంతానంకి జన్మ ఇచ్చారు. ఇందులో నలుగురు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. వృద్ధ జంట పెద్ద కుమారుడికి 60 ఏళ్లు. వీరి పిల్లలకు కూడా వివాహాలు జరిగి కుటుంబాలుగా ఏర్పడ్డారు. దాదాపు జీవిత చరమాంకంలో ఏడు దశాబ్దాల అనంతరం పెళ్లిముచ్చట తీర్చుకోవాలని ఆశపడిన ఈ జంట తమ కుమారులకు విషయం చెప్పారు.గ్రామపెద్దలు, కుటుంబసభ్యులు అందరూ కలిసి జూన్ 1న హల్దీ వేడుకతో పెళ్లి సంబరాలు మొదలు పెట్టి జూన్ 4వ తేదీన ఇద్దరికీ పెళ్లి చేసి డీజే పాటలు, నృత్యాలతో ఊరంతా ఊరేగించారు.

# బాధ్యతలు తీసుకున్న 24 గంటల్లోనే రాజీనామా

**హైదరాబాద్ పెన్ పవర్:**

భారీ చిత్రాలకు కూడా పర్సంటేజ్ అనే విధానాన్ని తీసుకురావాలని ఎగ్జిబిటర్లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీనికి నిర్మాతలు ఒప్పుకోవడం లేదు. ఈ పద్ధతిని గనక అమలు చేస్తే తాము తీవ్రంగా నష్టపోతామని వారు వాపోతున్నారు. ఈ వివాదం వల్ల సునీల్ నా రంగ్ తన పదవికి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోనే నారంగ్ ఈ నిర్ణయం తీసుకోవడం నిజంగా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. " నాకు సంబంధం లేకపోయినా సింగిల్ థియేటర్స్ వివాదంలోకి నన్ను లాగుతున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని" సునీల్ తన అంతరంగీకుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఇటీవల బంద్ వార్తలు వచ్చిన నేపథ్యంలో.. దాని వెనుక ఆ నలుగురు ఉన్నారంటూ జరిగిన ప్రచారం కూడా సునీల్ ను కలతకు గురి చేసినట్టు తెలుస్తోంది. ఆ నలుగురిలో సునీల్ కూడా ఉన్నారని ప్రచారం జరిగింది. అది ఆయనను తీవ్రంగా బాధపెట్టిందని సమాచారం.. ఆ వ్యాఖ్యలపై దిల్ రాజు, అరవింద్ లాంటి వాళ్లు రోజుల వ్యవధిలో విలేకరుల ముందుకు వచ్చి తమ వాణి వినిపించినప్పటికీ.. సునీల్ మాత్రం సైలెంట్ అయ్యారు.. ఇక ఇటీవల చాంబర్ ఆఫ్ కామర్స్ కొత్త కార్యవర్గం విలేకరుల సమావేశం నిర్వహించింది. అందులో శ్రీధర్ అనే వ్యక్తి చేసిన వ్యాఖ్యలు సునీల్ ను తీవ్రంగా వేదనకు గురిచేసాయి.. పెద్ద హీరోలను లక్ష్యంగా చేసుకొని శ్రీధర్ ఆరోపణలు చేశారు. శ్రీధర్ చేసిన వ్యాఖ్యల వెనుక సునీల్ ఉన్నారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా ఆయన రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ కమిటీకి తెలియజేశారు.సునీల్ రాజీనామాకు కారణమైన వివాదం ఏపీలో మొదలైంది. జూన్ 1 నుంచి థియేటర్లను మూసివేస్తామని వార్తలు వచ్చాయి. చిన్న సినిమాలు తక్కువ కాదని.. పెద్ద సినిమాల మాదిరిగానే పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ వల్ల సినీ పరిశ్రమ రెండు వర్గాలుగా విడిపోయింది. ఈ వివాదం నేపథ్యంలో సినిమా పరిశ్రమలో పనిచేసే పెద్దలు సమస్య పరిష్కారానికి కృషి చేయకుండా.. ఎవరికి వారుగా దూరం జరిగిపోయారు.. ఈ వివాదం ఏప్రిల్ 19న ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లాలో మొదలైంది. తూర్పుగోదావరి జిల్లాలోని అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత సత్యనారాయణ ఈస్ట్ గోదావరి జిల్లాలో డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ గా కొనసాగుతున్నారు. ఒక సందర్భంలో థియేటర్లను బంద్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తొలిసారిగా వ్యాఖ్యానించారు. అది కాస్త చినికి చినికి గాలి వానలాగా మారింది. చివరికి నైజాం దాకా విస్తరించింది.. నైజాం ఏరియాకి గుండెకాయ లాంటి హైదరాబాదులో ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు ను ఒక వేదిక బతుకు తీసుకొచ్చి చాంబర్ ఆఫ్ కామర్స్ అనేక సందర్భాల్లో చర్చలు జరిపింది. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. ఒకానొక దశలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్స్ మధ్య విపరీతమైన గొడవలు వచ్చాయి. దీని అందరికి కారణం పర్సంటేజ్, రెంట్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ఎగ్జిబిటర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని.. దానికోసం ఒక కమిటీని నియమిస్తామని చాంబర్ అఫ్ కామర్స్ కీలక ప్రకటన చేసింది. మే 24 లో సమావేశం నిర్వహించి చర్చలు కూడా జరిపింది.. ఇక ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఒక లేఖ వచ్చింది. దీంతో మే 25, మే 26న అల్లు అరవింద్, దిల్ రాజు వరుసగా విలేకరుల సమావేశాలు నిర్వహించి తమ వివరణ ఇచ్చుకున్నారు.." ఆ నలుగురిలో మాకు స్థానం లేదు. అసలు అందులో మేము లేము. పవన్ కళ్యాణ్ సినిమా ఎవరు అడ్డుకుంటారు. అడ్డుకునే స్థాయి ఎవరికి ఉంది" అని వారి వ్యాఖ్యానించారు.. అయితే థియేటర్ల నిర్వహణ వ్యయం అంతకంతకు పెరగడం.. ప్రేక్షకుల సంఖ్య తగ్గిపోవడం.. ఓటిటికి వెంటనే సినిమాలు వచ్చేయడం వల్ల తమకు నష్టం జరుగుతోందని థియేటర్లో ఓనర్లు చెబుతున్నారు. అయితే థియేటర్ ఓనర్ల సమస్యలు గాలికి వెళ్ళగా.. సినిమా పరిశ్రమలోని పెద్దలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు

. ఈ సమస్యలు 40 రోజులుగా సాగుతున్న వ్యవహారంలో తెరపైకి వచ్చినప్పటికీ.. పరిష్కార మార్గం మాత్రం కాన రాలేదు.. అప్పటికి దిల్ రాజు చెప్పినట్టుగానే.. ఫలు దఫాలుగా జరిగిన చర్చలు ఎటువంటి ఫలితం లేకుండానే అర్థాంతరంగా ముగిసిపోవడం విశేషం.. థియేటర్ లలో ప్రేక్షకులు సినిమా చూపించేలాగా పరిస్థితులు కనిపించడం.. సినిమాల బడ్జెట్ ను నియంత్రణలో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటేనే ఈ సమస్యలను పరిష్కరించడానికి సాధ్యమవుతుంది. లేకుంటే నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకునేదాకా వస్తుంది.

# రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్

**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ట్రాఫిక్ ఏసిపి గా నూతన బాధ్యతలు స్వీకరించిన అనంతరము ఆయన ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో రోడ్ల పైన, నగరంలోని ప్రధాన వీధుల్లో వాహనాలధాలు తమ వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. రామగుండం ప్రాంతం నిత్యము రాజీవ్ రహదారి పైన భారీ వాహనాలు రాకపోకలు ఉంటాయని వాహనాలు రద్దీ దృష్ట్యా వాహన యజమానులు డ్రైవర్లు జాగ్రత్త వాహనాలు నడపాలని అన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మద్యం

తాగి వాహనాలు నడిపిన, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించు కోకుండా వాహనం నడితే జరిమానా విధించబడునని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బీమా, వాహన పత్రాలు కలిగి కచ్చితంగా ఉండాలని తెలిపారు.

# ఆశను నిరాశ చేసితివా..

**హైదరాబాద్ పెన్ పవర్:**

సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కలేదు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అమాత్య స్థానం లభించలేదు. రాములమ్మకు మంత్రదండం సాధ్యం కాలేదు. మొత్తంగా అధిష్టానం ఎవరినైతే ఫిక్స్ చేసిందో వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పదవుల మీద ఆశలు పెట్టుకున్న వారికి రిక్త హస్తాలే మిగిలాయి.కాంగ్రెస్ పార్టీలో సిఫారసు రాజకీయాలకు కొదవ ఉండదు. గ్రూపు రాజకీయాలకు అడ్డు ఉండదు. అలాంటి చోట కేబినెట్ విస్తరణలో ఆశావాహులకు కాకుండా పైరవీకారులకు పదవులు లభిస్తాయని అంచనా ఉన్నది. మీడియాకు కొన్ని పేర్లు లీక్ చేసినప్పటికీ.. వారికి పదవులు లభిస్తాయనే స్పష్టత లేదు.. వాస్తవానికి కేబినెట్ విస్తరణ జరుగుతుందని ఎప్పటి నుంచో ప్రచారం మొదలైంది. దీనిపై అనేక సందర్భాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు వెళ్లి వచ్చారు. పార్టీ పెద్దలను కలిశారు. కొన్నిసార్లు ఆయన ఒక్కరు మాత్రమే వెళ్లారు. ఇక అనేక సందర్భాలలో భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు వెళ్లారు. ఇలా అనేక సందర్భాల్లో ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన తర్వాత చివరికి.. మంత్రివర్గం విస్తరణ పై ఒక క్లారిటీ వచ్చిందిశ్రీహరి ముదిరాజ్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవులు లభించాయి. బిసి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం పట్టుదలతో ఉండడంతో.. సిఫారసులకు లెక్కలేకుండా పోయింది. వాస్తవానికి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విజయశాంతికి అవకాశం లభిస్తుందని ప్రచారం జరిగింది. ఎందుకంటే సుదర్శన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి కే సి వేణుగోపాల్ రెడ్డి నుంచి అండదండలు ఉన్నాయి. విజయశాంతికి ఏసిసి అధ్యక్షుడి ఆశీర్వాదాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నప్పటికీ కూడా ఈ ముగ్గురికి పదవులు రాకపోవడం విశేషం. వీరు ముగ్గురు కూడా మంత్రి పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. వీరు మాత్రమే కాదు అద్దంకి దయాకర్ కూడా మంత్రి అవతారని ప్రచారం జరిగింది. అద్దంకి దయాకర్ అనుచరులు సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం కూడా చేశారు. కాని చివరికి అధిష్టానం తాము అనుకున్న వారికి మాత్రమే పదవులు ఇచ్చింది. అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో స్థానిక నాయకత్వం.. ఆ ముగ్గురికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చినట్టు పేర్కొంది. ఇక డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి రావడం విశేషం. ఆయన తొలిసారిగా డోర్నకల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ముఖ్యమంత్రి దగ్గర పరపతి ఎక్కువ ఉండడంతో.. చివరికి ఉపసభాపతి పోస్టును సాధించారు. తాజాగా ప్రకటించిన మంత్రి వర్గంలో కరీంనగర్ జిల్లా చెందిన ఒక నాయకుడికి పదవి లభించింది. మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ నుంచి ముగ్గురు నాయకులకు మంత్రి పదవులు లభించడం విశేషం. ఇక ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బట్టి విక్రమార్క మంత్రులుగా కొనసాగుతున్నారు.. ఇప్పుడు ఈ జాబితాలోకి కరీంనగర్ జిల్లా నాయకులు కూడా చేరిపోయారు. కరీంనగర్ జిల్లా నుంచి శ్రీధర్ బాబు, ప్రభాకర్ తో పాటు లక్ష్మణ్ కు కూడా మంత్రి పదవులు లభించడంతో.. ఖమ్మం తోపాటు కరీంనగర్ కూడా ముగ్గురు మంత్రులతో కొనసాగుతోంది.

# మొదలైన బుజ్జగింపుల పర్వం



**హైదరాబాద్ పెన్ పవర్:**

మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలను పార్టీ నాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రి వర్గ విస్తరణలో పదవులు రాని వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఇంటికి పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ లు చేరుకున్నారు. ఈ దఫా విస్తరణలో సుదర్శన్ రెడ్డికి చోటు దక్కలేదు. సుదర్శన్ రెడ్డి ఇంటికి... దీంతో ఆయనను బుజ్జగించేందుకు సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకుని నేతలు బుజ్జగిస్తున్నారు. విస్తరణలో తనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరుతున్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీ, నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో తనకు అవకాశం కల్పించాలన్నసుదర్శన్ రెడ్డి పేరును పరిశీలనలోకి తీసుకోలేదు. రెడ్డి సామాజికవర్గానికే ఈ విస్తరణలో చోటు దక్కలేదు. దీంతో ఆయనకు నచ్చ చెప్పేందుకు అగ్రనేతలు సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లారు. తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కూడా వీరిద్దరూ భేటీ కానున్నారని తెలిసింది

**మూడు సామాజిక వర్గాలకు..**

మంత్రి వర్గ విస్తరణ జరిగింది. ముగ్గురికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ముగ్గురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇద్దరు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి, ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రివర్గంలో చోటు దక్కింది. వీరిలో గడ్డం వివేక్ మాల సామాజికవర్గానికి చెందిన వారు కాగా, అడ్లూరి లక్ష్మణ్ మాదిగ సామాజికవర్గానికి చెందిన వారు. ఇక వెనకబడిన తరగతులకు చెందిన అడ్లూరి లక్ష్మణ్ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొత్త మంత్రులకు సంబంధించిన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. గడ్డం వివేక్ ఇంగ్లీష్ లోనూ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

## లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్...
# ఆసీస్ క్రికెటర్లకు నో ఎంట్రీ!

- డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు లార్డ్స్‌లో ఆస్ట్రేలియాకు ప్రాక్టీస్ నిరాకరణ
- అదే మైదానంలో భారత జట్టుకు శిక్షణకు అనుమతి
- ఆసీస్‌ను కాదని భారత్‌కు ప్రాధాన్యత ఇచ్చారంటూ ఆరోపణలు
- తొలుత నిరాకరించినా, చివరకు ఆదివారం ఆసీస్‌కు ప్రాక్టీస్ ఛాన్స్
- లార్డ్స్‌లో గత అనుభవాలపై పాట్ కమిన్స్ వ్యాఖ్యలు
- జూన్ 11 నుంచి దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిష్ఠాత్మక ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఊహించని అడ్డంకి ఎదురైంది. ఫైనల్ మ్యాచ్ జరగనున్న ప్రఖ్యాత లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి ఆస్ట్రేలియా జట్టుకు అనుమతి లభించలేదు. అందుకు కారణం, అదే సమయంలో లార్డ్స్ మైదానంలో టీమిండియా ప్రాక్టీస్ చేస్తూ ఉండడమే. టీమిండియా... జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో ఐదు టెస్టుల సిరీస్ లో తలపడుతుండడం తెలిసిందే. అటు, ఆస్ట్రేలియా జట్టు జూన్ 11న దక్షిణాఫ్రికాతో డబ్ల్యూటీసీ ఫైనల్ సమరానికి సిద్ధమవుతోంది.

లార్డ్స్‌లోని ట్రైనింగ్ గ్రౌండ్ అందుబాటులో లేదని ఆస్ట్రేలియా జట్టుకు నిర్వాహకులు తెలిపారు. పాట్ కమిన్స్ నేతృత్వంలోని జట్టుకు అనుమతి ఎందుకు నిరాకరించారనే దానిపై కచ్చితమైన కారణాలు వెల్లడి కాలేదు. అయితే, ఆసక్తికరంగా, అదే సమయంలో భారత క్రికెట్ జట్టు సభ్యులు లార్డ్స్‌లోనే ప్రాక్టీస్ చేస్తుండటం గమనార్హం. ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడేందుకు వచ్చిన భారత జట్టుకు శిక్షణకు అనుమతి లభించడం, ఆస్ట్రేలియాను మాత్రం కాదనడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌ల వేదికలు మార్పు.. కొత్త వేదికలు ప్రకటించిన బీసీసీఐ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది (2025) చివర్లో వెస్టిండీస్, దక్షిణాఫ్రికా క్రికెట్ జట్లు ఇండియాలో పర్యటించనున్నాయి. టీమిండియాతో టెస్ట్, వన్డే, టీ20 మ్యాచులు ఆడనున్నాయి. మొదటగా 2025 అక్టోబర్?లో కరేబియన్ జట్టు రెండు టెస్ట్ మ్యాచ్‌ల కోసం భారత్?కు రానుంది. ఈ సిరీస్ అక్టోబర్ 2 నుంచి గుజరాత్?లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ కోల్?కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే, రెండవ టెస్ట్‌ను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ నుంచి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియానికి మార్చింది బీసీసీఐ. అక్టోబర్ 10 నుండి 14 మధ్య ఈ రెండో టెస్ట్ ఢిల్లీ వేదికగా జరగనుంది. దీనితో పాటుగా ఇండియా, సౌతాఫ్రికా మధ్య జరగనున్న రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్ వేదికలను కూడా మార్చింది బీసీసీఐ. బీసీసీఐ షెడ్యూల్ ప్రకారం భారత్, సౌతాఫ్రికా మధ్య తొలి టెస్ట్ నవంబర్ 14 నుంచి ఢిల్లీలో జరగాల్సి ఉంది. కానీ ఈ మ్యాచ్ వేదికను బీసీసీఐ మార్చింది. ఢిల్లీ నుంచి కోల్?కతాకు తరలించింది. ప్రోటీస్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వేదికల్లో మాత్రం ఎటువంటి మార్పులు చేయలేదు బీసీసీఐ. ఇండియా , దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న మూడు వన్డే మ్యాచ్‌ల వేదికలను కూడా బీసీసీఐ ఛేంజ్ చేసింది. ఈ మ్యాచ్‌లను బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియం నుంచి రాజ్‌కోట్‌లోని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియానికి తరలించింది. వేదికలలో మార్పులకు సంబంధించిన కారణాన్ని బీసీసీఐ స్పష్టం వెల్లడించనప్పటికీ.. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శీతాకాలంలో ఢిల్లీలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది. ఇండియా, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుండి ఢిల్లీలో జరగాల్సి ఉంది. ఈ సమయంలో వింటర్ సీజన్ పీక్స్ లో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే భారత్, సౌతాఫ్రికా మధ్య జరగాల్సిన తొలి టెస్ట్?ను ఢిల్లీ నుంచి కోల్ కతాకు మార్చినట్లు తెలుస్తోంది.

బీసీసీఐ మార్పులు చేసిన షెడ్యూల్:

ఇండియా వెస్టిండీస్ టెస్ట్ సిరీస్

మొదటి టెస్ట్ - అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 6 వరకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో

రెండవ టెస్ట్ - అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 14 వరకు న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో

భారత్ VS దక్షిణాఫ్రికా

మొదటి టెస్ట్ - నవంబర్ 14 నుండి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్

2వ టెస్టు - నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలో

మొదటి వన్డే - నవంబర్ 30 - రాంచీ

# ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్.. డబ్ల్యూటీసీలో భారీ రికార్డుపై కన్నేసిన బుమ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్, భారత్ మధ్య జూన్ 20 నుంచి ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభంకానుంది. ఈ సిరీస్‌ను ఇది వరకు పటౌడీ ట్రోఫీగా పిలవగా.. తాజాగా తెందుల్కర్-అండర్సన్ ట్రోఫీగా నామకరణం చేశారు. తొలి టెస్టు హెడింగ్లీలోని లీడ్స్ వేదికగా జరగనుంది. ఇంగ్లండ్‌లో భారత్ చివరగా 2007లో టెస్టు సిరీస్ నెగ్గింది. కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్‌తో యువ ఆటగాళ్లు జట్టులోకి వచ్చారు. వీరు ఇంగ్లండ్‌లో ఏ మేరకు రాణిస్తారో చూడాలి. బ్యాటర్లు రాణించడంతో బౌలింగ్ దళం కూడా సమష్టిగా రాణిస్తే అక్కడ భారత్ మళ్లీ సిరీస్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే, ఫిట్‌నెస్ సమస్యలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనే ఆడనున్నాడు. ఈ సిరీస్‌లో బుమ్రా ఏ మూడు మ్యాచ్‌ల్లో ఆడతాడు అనే దానిపై స్పష్టత లేదు. అయితే, రానున్న సిరీస్‌లో బుమ్రా భారీ రికార్డు అందుకునే అవకాశముంది. మరో రెండుసార్లు ఐదు వికెట్ల ఘనత సాధిస్తే అద్భుత రికార్డు తన పేరిట లిఖించుకుంటాడు. డబ్ల్యూటీసీ చరిత్రలో 12 సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన తొలి బౌలర్‌గా రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం రవిచంద్రన్ అశ్విన్ (11) ఒక్కడే బుమ్రా కంటే ముందున్నాడు.

కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది



# ‘ఢీ’ సీక్వెల్ రెడీ అవుతోందా?



మంచు విష్ణు ‘కన్నప్ప’తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. ‘కన్నప్ప’ సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. ‘కన్నప్ప’ షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. ‘కన్నప్ప’ కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో ‘ఢీ ‘సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే.

కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది ‘కన్నప్ప’ రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. ‘కన్నప్ప’ సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే ‘ఢీ’ అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.

అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com